ANDHRA JYOTI, Vijayawada Regd. No. 375

File Copy
Dept. of Information and Public Relations, Hyd. A. P.

Telephone : 1343

చందారేట్లు

	పోస్టు ద్వారా	రోడ్డు ద్వారా
	రూ. న.పై.	రూ. న.పై.
సంవత్సరానికి	28 00	31 00
ఆరు మాసాలకు	14 00	15.50
మూడు మాసాలకు	7 00	7 90
ఒక మాసానికి	2 40	2.65

అడ్వాన్సుగా పంపాలి
ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334, విజయవాడ-2

ఆంధ్రజ్యోతి

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

12០103

సంపుటి 2 :: సంచిక 347 || విజయవాడ, జూన్ 21, 1962 గురువారం || 6 పేజీలు :: 7 నయాపైసలు

ప్రాసెస్ బ్లాకులు
ఆఫ్ టోన్
లైన్ బ్లాకులు
సకాలంలో చేసిఇవ్వగలము
ఆంధ్రజ్యోతి
పో. బా. నెం. 334, విజయవాడ-2

మొత్తం ఆంధ్రప్రదేశ్ కు సమగ్రమైన మునిసిపాలిటీల శాసనం

చేయనున్నట్టు అసెంబ్లీలో పురపాలక సంఘాల చట్టం సవరణ బిల్లుపై ప్రసంగిస్తూ

మంత్రి శ్రీ ఆలపాటి వివరణ

ఇప్పటి సభ్యుల పదవీ కాలాన్ని పొడిగించరాదని పలువురి సూచన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, జూన్ 20—

మంత్రి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య నిన్న ప్రతిపాదించిన ఆంధ్రప్రదేశ్ (ఆంధ్ర ప్రాంత) జిల్లా మునిసిపాలిటీల చట్ట (1920) సవరణ బిల్లుపై రాష్ట్ర అసెంబ్లీలో నేడు చర్చ ప్రారంభమైనది.

ఈ సందర్భంలో మంత్రి ఆలపాటి నేడు మాట్లాడుతూ రాష్ట్రమంతకు సమగ్రమైన మునిసిపాలిటీల శాసనం చేయాలని ప్రభుత్వం ఉద్దేశిస్తున్నందున ఈలోగా ఈ సవరణ అవసరమైనదన్నారు.

పురపాలక సంఘ సభ్యుల పదవీకాల గడువును పరిమితిని మూడు సంవత్సరాలనుంచి అయిదు సంవత్సరాలకు పొడిగించడం ఈ బిల్లు ఉద్దేశం.

ఇప్పుడు పదవిలోవున్న పురపాలక సంఘ సభ్యుల పదవీకాలం జులై ఒకటవ తేదీతో ముగియగలదు. అయితే వీరి పదవీ కాలాన్నికూడా ఈ బిల్లుద్వారా మరి రెండు సంవత్సరాలు పొడిగించాలని ప్రభుత్వం ఉద్దేశిస్తున్నది.

నేడు అసెంబ్లీలో జరిగిన చర్చలో ప్రతిపక్షాల సభ్యులేగాక పలువురు కాంగ్రెస్ సభ్యులుకూడా ఈ బిల్లును తీవ్రంగా విమర్శించారు.

శ్రీ తెన్నేటి విశ్వనాథం చర్చను ప్రారంభిస్తూ పురపాలక సంఘ సభ్యుల పదవీకాలాన్ని పొడిగింతడాన్ని ప్రతిఘటించారు. తానుకూడా కౌన్సిలర్, చైర్మన్ పదవులు నిర్వహించానని ఆయన చెబుతూ పురపాలక సంఘ సభ్యులకు ఇప్పుడున్న పదవీ కాలపరిమితి ఏమాత్రం తక్కువ కాదన్నారు.

ఈ కాలపరిమితిని అయిదు సంవత్సరాలకు పొడిగించాలని కొన్ని మునిసిపాలిటీలు కోరినట్టు బిల్లు లక్ష్యాలలో పేర్కొనబడినదని కాని ఆ మునిసిపాలిటీల పేర్లు లేవని శ్రీ విశ్వనాథం తెలుపుతూ ఇది కొంత అనుమానంగా వున్నదన్నారు.

ఇప్పుడున్న శాసనం ప్రకారం పురపాలక సంఘ సభ్యులపై ప్రజలకు అసంతృప్తి కలిగితే మూడేళ్ళ తర్వాత వారిని మార్చే అవకాశం వున్నదని, ఇలా అయిదేళ్ళ వరకు కాలపరిమితిని పొడిగిస్తే అంతవరకు ప్రజలకు ఆ అవకాశం వుండదని ఆయన అన్నారు.

ఆంధ్రలోని 34 మునిసిపాలిటీలలో ఇంతవరకు ఎన్నికలు ఎందువల్ల జరపలేదని ఆయన ప్రశ్నించారు.

ప్రతిపక్ష నాయకుడు శ్రీ సుందరయ్య మాట్లాడుతూ అయిదు సంవత్సరాలకు పురపాలక సంఘ సభ్యుల పదవీ కాలాన్ని పొడిగించడానికి తాను వ్యతిరేకిని కాకపోయినా ప్రస్తుతం పదవిలోవున్న వారికి దీనిని వర్తింపజేయడం మాత్రం సబబు కాదన్నారు.

ఇలా వర్తింపచేయడంలో ప్రభుత్వ ఉద్దేశం ఒకదాని తర్వాత ఒకటి చొప్పున ప్రతిపక్షాల చేతులలోని పురపాలక సంఘాలను రద్దుచేయడమే నని తోస్తున్న దన్నారు.

శ్రీ తమ్మిన పోతరాజు మాట్లాడుతూ విజయవాడ స్పెషల్ ఆఫీసరుగా సమర్థంగా పనిచేసిన శ్రీ అజిత్ సింగ్ ను బదిలీ చేసినందుకు నిరసన తెలిపారు.

విజయవాడ వార్డుల పునర్విభజన విధానాన్ని కూడా ఆయన విమర్శించారు. ఈ పునర్విభజనలో కమ్యూనిస్టు పార్టీని సంప్రదించలేదని ఆయన అన్నారు. ఈ పునర్విభజన వల్ల పురపాలక సంఘంపై కాంగ్రెసు పలుకుబడి ఎక్కువ కాగలదన్న అనుమానం ఆయన వ్యక్తం చేశారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య తన ప్రసంగంలో పురపాలక సంఘ సభ్యుల పదవీ కాలాన్ని పొడిగించడం పట్ల వ్యతిరేకతను వెల్లడించారు.

ప్రస్తుతం పదవిలో వున్నవారికి ఈ పొడి

శ్రీ సిన్నపనేని వెంకట్రావు అన్నారు.

గడువును పొడిగింపు చేయడం సముచితం కాదని

కాంగ్రెస్ సభ్యుడు శ్రీ జి. సి. కొండయ్య కూడా ఈ బిల్లును వ్యతిరేకిస్తూ పురపాలక సంఘ సభ్యులకు పరిమితి రెండేళ్ళు వుంటే చాలు నన్నారు.

నేటి చర్చలో మొత్తం 19 మంది పాల్గొన్నారు. వీరిలో ఇద్దరు కాంగ్రెస్ సభ్యులు తప్ప మిగతావారంతా ఈ పదవీకాలం పొడిగింపును వ్యతిరేకించారు.

చర్చకు మంత్రి శ్రీ ఆలపాటి సమాధానమిస్తూ మనం అభివృద్ధి పథకాలకోసం పంచవర్ష ప్రణాళికలను ఏర్పాటు చేసుకున్నామని అలాగే ఈ మునిసిపాలిటీల పదవీ కాలం కూడా అయిదేళ్ళువుంటే బాగుంటుందని తోచినదని అన్నారు.

ప్రతిపక్షంవారి చేతులలో వున్న పురపాలక సంఘాలను ప్రభుత్వం రద్దుచేస్తున్నదన్న ఆరోపణను ఆయన ఖండిస్తూ ఎక్కడ అవకతవకలున్నట్టు కనిపిస్తే అక్కడ చర్యలు తీసుకొనడం జరుగుతున్నదన్నారు.

[మిగతా 5 వ పేజీలో]



హైదరాబాదులో ఉద్యోగుల భీమా పథకం క్రింది ఆస్పత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి

సంప్రదింపుల ద్వారానే కాశ్మీర్ సమస్యాపరిష్కారం

భద్రతా సంఘం చర్చలో అరబ్ రిపబ్లిక్, ఘనా, ఐర్లాండ్, రుమేనియాల సూచన

ఐక్యరాజ్యసమితి, జూన్ 20—

కాశ్మీర్ సమస్యపై చర్చను కొనసాగించే నిమిత్తం భద్రతా సంఘం నిన్నరాత్రి తిరిగి సమావేశమైంది.

ఈ సమస్య ఉభయ పక్షాలు సరాసరి సంప్రతించుకొనడం ద్వారానే పరిష్కారం కాగలదని సంయుక్త అరబ్ రిపబ్లిక్, ఐర్లెండ్, రుమేనియా, ఘనాలు ఉద్ఘాటించాయి.

సమావేశానికి ఇండియా ప్రతినిధివర్గం నాయకుడు శ్రీ కృష్ణమీనన్ హాజరయ్యారు. పాకిస్తాన్ తరపున శ్రీ మహమ్మద్ జఫ్రుల్లాఖాన్ హాజరయ్యారు.

ఇండియా, పాకిస్తాన్ లు భద్రతాసంఘం సభ్యులుకాకపోయినప్పటికీ, ఓటింగ్ హక్కు లేకుండా చర్చలో పాల్గొంటున్నాయి.

గతంలో కాశ్మీర్ సమస్యపై భద్రతా సంఘం తీర్మానం రూపొందించిన తరువాత ఇండియా ఉపఖండంలోను, ఆసియాలోను పరిస్థితులు మారిపోయినవని, ఈ మార్పును విస్మరించరాదన్న ఇండియా వైఖరిని కొంచెం హెచ్చుతగ్గులతో అరబ్ రిపబ్లిక్, ఐర్లాండ్, రుమేనియా, ఘనా ప్రతినిధులు బలపరిచారు.

ఇండియా, పాకిస్తాన్ ల సంప్రతింపులను మూడవ పక్షం ప్రోత్సహించడాన్ని ఘనా, ఐర్లాండ్ లు సమర్థించాయి గాని, ఆ విధంగా మూడవపక్షాన్ని బలవంతంగా ఏర్పాటుచేయడాన్ని అవి తిరస్కరించాయి.

నిన్నటి సమావేశంలో మొట్ట మొదట ప్రసంగించిన ఘనా ప్రతినిధి అలెక్స్ క్వైసాన్ సాకే ఇండియా, పాకిస్తాన్ ప్రభుత్వాల వైఖరులను స్పష్టంగా తెలిపినందుకు శ్రీ మీనన్ ను, శ్రీ జఫ్రుల్లాఖాన్ ను అభినందించారు.

దీనివల్ల కాశ్మీర్ సమస్యకు సంబంధించిన చారిత్రక, న్యాయ, రాజకీయ విషయాను సక్రమంగా అవగాహన చేసుకొనడానికి ఉపయోగపడిందని ఆయన అన్నారు.

భద్రతా సంఘం చర్చ మొత్తం మీద ఇండియాకు అనుకూలంగా కనపడుతోంది. పాకిస్తాన్ తనకు విజయంగా చెప్పుకో తగిన తీర్మానం ఏదైనా భద్రతా సంఘంలో ప్రవేశపెట్టడం జరుగుతుందా అన్న ప్రశ్న ఒక్కటీ వేచి చూడవలసివుంది.

ఈ విషయంలో తమ వైఖరిని తెలియజేయడానికి భద్రతాసంఘం సభ్యులలో చాలా మంది నిరాకరించారు.

సమావేశంలో తీర్మానం ప్రవేశపెట్టడం జరుగుతుందా లేదా అన్న విషయం మిగిలిన సభ్యులపై అమెరికా తీసుకొనవచ్చే ఒత్తిడిపై ఆధారపడి వుంటుందని అభిజ్ఞవర్గాలవారు పేర్కొంటున్నారు.

కొంతమంది సభ్యులు తమ ప్రభుత్వాల నుంచి ఆదేశాలను పొందడానికి వీలుగా సమావేశాన్ని గురువారం వరకు వాయిదా వేయాలన్న ... ప్రతిపాదనను రష్యా ... సమర్థించడానికి ... అమెరికా ఏదో "ఎత్తుగడ" వేస్తున్నదన్న అనుమానమేనని పరిశీలకులు భావిస్తున్నారు.

(మిగతా 2 వ పేజీలో)

లోకంతీరు

"అదేవిటండీ. మీకు యిబ్బందిగా వుంటే హాడడు మార్చేస్తానండీ! అదేదో అలా మీరు చెవులు మూసుకోవడం దేనికి ?"

లావోస్ నాయకుల చర్చలలో ప్రతిష్టంభన

రాజు చేయవలసిన ప్రకటనపై అభిప్రాయభేదాలు

వియన్ టియన్, జూన్ 19—లావోస్ మిశ్రమప్రభుత్వ స్థాపన విషయమై రాజు చేయవలసిన ప్రకటనలోని పదజాలంపై అభిప్రాయభేదం ఏర్పడినందువల్ల లావోస్ నాయకులమధ్య జరుగుతున్న చర్చలలో నేడు ప్రతిష్టంభన ఏర్పడింది.

మితవాద వర్గం చేసిన ఒక ప్రతిపాదనను తటస్థ వర్గం నాయకుడు ప్రిన్స్ సువర్ణ పూమా తిరస్కరించడంతో ఈ ప్రతిష్టంభన కలిగింది.

ప్రిన్స్ సువర్ణపూమా వియన్ టియన్ రాక

వియన్ టియన్, జూన్ 19—లావోస్ మిశ్రమ ప్రభుత్వం ప్రధానిగా ఎన్నికైన ప్రిన్స్ సువర్ణపూమా తన ప్రభుత్వాన్ని లాంఛనంగా ఏర్పాటుచేయడానికి జార్స్ మైదానంనుంచి ఓన్న ఇక్కడకు వచ్చారు.

కొత్త ప్రభుత్వంలో విదేశ వ్యవహారాల మంత్రిగా నియమితులయిన క్వినిమ్ ఫోసెనా కూడా ఆయన వెంటవున్నారు.

ఉపప్రధానిగా ఎన్నికైన ప్రిన్స్ సుఫానోవాంగ్ నిన్న ఇక్కడకు రావలసివుంది గాని రాలేదు. ఆయనఇంకా ఉత్తరవియత్నాంలోని హనోయ్ లోనే వున్నారని అభిజ్ఞవర్గాలద్వారా తెలియవచ్చింది.

మితవాద ప్రభుత్వం తన రాజీనామాను నేడు రాజు సవంగ్ కు అందజేయగలదు.

ప్రిన్స్ సుఫానోవాంగ్ ఇంకా హనోయ్ లో వుండడంవల్ల కొత్తచిక్కు ఏర్పడినట్టు తోస్తున్నదని ఒక అధికార వర్గంవారు వ్యాఖ్యానించారు.

అమెరికాపై ప్రిన్స్ సుఫానోవాంగ్ ఆరోపణ

హాంగ్ కాంగ్, జూన్ 19— జార్స్ మైదానం ఒప్పందాన్ని విఫలం చేయడానికి అమెరికా ప్రయత్నిస్తున్నట్టు ప్రిన్స్ సుఫనోవాంగ్ ఆరోపించారని నవచైనా వార్తాసంస్థ నిన్న తెలియజేసింది.

డాక్టర్ ప్రసాద్ పాట్నాపునరాగమనం

పాట్నా, జూన్ 19— మాజీ రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్ తన సిబ్బందితో ఒక ప్రత్యేక విమానంలో నేడు ఢిల్లీనుంచి ఇక్కడకు వచ్చారు.

డాక్టర్ ప్రసాద్ అల్లుడు వ్యక్తిరేకు సన్నిహితుడు ప్రారంభోత్సవం చేయడానికి న్యూ ఢిల్లీ వెళ్ళారు.

ప్రాచీన సుమేరియా శాసనాలు

పరిశోధనలో రష్యన్ భాషావేత్త విజయం

మాస్కో, జూన్ 20 —

"ఈ యుగానికి పూర్వం 28 వ శతాబ్ది నాటి" సుమేరియా శాసనాలను చదవడంలో ఒక సోవియెట్ ప్రాచ్య భాషావేత్త కృతకృత్యుడైనట్టు టాస్ వార్తా సంస్థ నిన్న ఇక్కడ తెలియజేసింది.

ఈ శాసనాలు చాలా క్లిష్టమైన లిపిలో వున్నాయి. ఇంతవరకు మానవునకు తెలిసిన అత్యంత పురాతన శాసనాలు ఇవే.

వీటిని చదవడంలో విజయం సాధించిన ప్రాచ్య భాషా వేత్త లెనిన్ గ్రాడ్ కు చెందిన ఆలిక్ వేమాన్.

ఈ శాసనాలమీది ఏవో కొద్ది గుర్తులను మాత్రమే ఇంతకు పూర్వం చదవడం జరిగింది.

"లడఖ్ లో పరిస్థితి ఇండియాకే ప్రస్తుతం అనుకూలం" - నెహ్రూ ప్రకటన

న్యూఢిల్లీ, జూన్ 20—

లడఖ్ లో ప్రస్తుతం వున్న పరిస్థితి గతంలో కంటె ఇండియాకు ఎక్కువ అనుకూలంగావున్నదని, అంతకంతకు ఈ అనుకూలపరిస్థితి మరింత పెరుగుతున్నదని ప్రధాని నెహ్రూ నేడు లోకసభలో తెలిపారు.

లడఖ్ లో ఇటు ఇండియా సేనలు, అటు చైనా సేనలు కూడా రావడం పోవడం వున్నదని, అయితే కొద్దిపాటి ప్రాంతంలో నే ఈ రాకపోకలు సాగుతున్నవని శ్రీ నెహ్రూ వివరించేశారు.

అయితే చైనా వారు ఈ ప్రాంతంలో ఎక్కడైనా ఒక మైలు, అరమైలు తమ వశం చేసుకున్నా ఇక్కడి వారి రాకపోకలను దురాక్రమణలుగా పేర్కొనడం సరికాదని ఆయన అన్నారు.

సరిహద్దు చైనావారు ఏమాత్రం ముందుకు రాలేదన్నారు.

శ్రీ హేమబారువా ప్రవేశ పెట్టిన ఒక వాయిదా తీర్మానంపై ప్రసంగిస్తూ, ప్రధాని నెహ్రూ పై విధంగా తెలియజేశారు.

ప్రధాని నెహ్రూ చేసిన ప్రకటనదృష్ట్యా వాయిదా తీర్మానానికి అనుమతిఇవ్వడానికి స్పీకర్ శ్రీ హుకుం సింగ్ నిరాకరించారు.

శ్రీ నెహ్రూ తన ప్రసంగంలో చైనా ప్రభుత్వంతో జరిపిన ఉత్తర ప్రత్యుత్తరాలను యథాప్రకారంగా సభ ముందుంచామన్నారు. లడఖ్ లో కొద్దిపాటి ప్రాంతంలో ఇటు మన సైనికులు, అటు చైనావారి సైనికులు కూడా రాకపోకలు జరపడం వున్నదని దీనిని దురాక్రమణగా భావించడం సరికాదని ఆయన అన్నారు.

ఈ అంశాలను తాను బలహీనంగా చెప్పడం సముచితంకాదని. అయితే ఇప్పటి పరిస్థితి ఇండియాకే అనుకూలంగా వున్నదని మాత్రం తాను సభకు హామీ ఇవ్వగలనని ప్రధాని అన్నారు

కమ్యూనికేషన్ సౌకర్యాలు లోపించడ లడఖ్ ప్రాంతంలో మనకొక అవరోధమని. ఈ అవరోధాన్ని తొలగించుకొనడానికి రోడ్ల నిర్మాణం వంటివి జరుగుతున్నవని ఆయన వివరించారు. అక్కడ మన సైన్యం కూడా బలీయమైనదే నన్నారు. ఆ ప్రాంతంలో పరిస్థితి నూటికి నూరుపాళ్ళు సంతృప్తికరంగా వున్నదని తాను చెప్పజాలనని రోజు రోజుకు పరిస్థితి మెరుగవుతున్నదని శ్రీ నెహ్రూ తెలిపారు.

నేడు పత్రికలలో వెలువడిన వార్తలవల్ల కొత్తగా దురాక్రమణలు జరిగినట్టు భావించ

[మిగతా 2 వ పేజీలో]

దక్షిణాఫ్రికా భారతీయుల సమస్య

చర్చలకు ఇండియా సంసిద్ధత

న్యూఢిల్లీ, జూన్ 19--దక్షిణాఫ్రికాలోని భారతీయుల సమస్యపై చర్చలు జరపడానికి తాము సంసిద్ధంగా వున్నట్టు ఇండియా దక్షిణాఫ్రికా ప్రభుత్వానికి తెలియజేసిందని విదేశ వ్యవహారాల శాఖ ఉపమంత్రి శ్రీ దినేష్ సింగ్ నేడు లోకసభలో వ్రాతపూర్వకంగా తెలియజేశారు.

గత నవంబరు నెలలో సమితి జనరల్ అసెంబ్లీ చేసిన తీర్మానం ప్రకారం ఇండియా ప్రభుత్వం ఈ నిర్ణయం చేసినదని దక్షిణాఫ్రికా ప్రభుత్వం నుంచి ఇంతవరకు ఎట్టి సమాధానం రాలేదని ఆయన చెప్పారు

"బెర్లిన్ సమస్య యుద్ధానికి దారితీయదు"

పాశ్చాత్య రాజ్యాలతో ఒప్పందం చేసుకొనగలమని క్రుశ్చెవ్ ప్రకటన

బుఖారెస్ట్, జూన్ 19—పశ్చిమ జర్మనీ సమస్య యుద్ధానికి దారితీస్తుందని భావించడానికి అవకాశం లేదని రష్యా ప్రధాని శ్రీ క్రుశ్చెవ్ నేడిక్కడ చెప్పారు.

శ్రీ క్రుశ్చెవ్ నేడిక్కడ డాక కార్మికుల సభలో ప్రసంగిస్తూ, జర్మనీ, శాంతిసంధిపైన పశ్చిమ జర్మనీ సమస్య పరిష్కారంపైన అమెరికన్ లు, తదితరులతోను ఒప్పందం కుదుర్చుకొనాలని తాము వాంఛిస్తున్నామని అన్నారు.

ఒప్పందం కుదుర్చుకొనడంలో విఫలమయిన పక్షంలో జర్మన్ డెమొక్రాటిక్ రిపబ్లిక్ తో శాంతిసంధిని ఏర్పాటు చేసుకొనగలమని ఆయన అన్నారు

అమెరికన్లతో యుద్ధానికి దిగడానికి తమకు ఇష్టం లేదని ఆయన చెప్పారు

భారత భూభాగంలో చైనా సైనిక స్థావరాలు

1960-61 లో కొత్తగా అయిదింటిని ఏర్పాటు చేసినందుకు ఢిల్లీ నిరసన

న్యూఢిల్లీ, జూన్ 20—

1960-61 తర్వాత భారత భూభాగంపై చైనా కొత్తగా అయిదు సైనిక స్థావరాలను ఏర్పాటు చేసుకొన్నందుకు ఈ నెల ఆరవ తేదీన చైనాకు వ్రాసిన లేఖలో ఇండియా తన నిరసనను తెలిపింది

ఈ లేఖలో చైనా దురాక్రమణదారులు కొత్తగా భారత భూభాగంపై అక్రమణలు జరపడం పట్ల ఇండియా చైనా ప్రభుత్వానికి తీవ్ర నిరసన తెలుపుతూ ఈ అక్రమ కార్యకలాపాలకు స్వస్తి చెప్పించాలని కోరింది.

ఈ లేఖను విదేశాంగ వ్యవహారాల స్టేట్ మంత్రిణి శ్రీమతి లక్ష్మీమీనన్ నిన్న లోకసభ ముందుంచారు. దీనితోపాటు చైనా-భారత సరిహద్దు వివాదంపై జరిగిన మరి కొన్ని ఉత్తర ప్రత్యుత్తరాలను కూడా ఆమె సభ ముందుంచారు.

చైనా ఆరోపణలు : నెహ్రూ ప్రకటన

చైనా-భారత సరిహద్దు పశ్చిమం వైపున భారతీయ సైన్యాలు కొత్తగా దురాక్రమణ జరిపినవని ఆరోపిస్తూ మే 28 వ తేదీన చైనా వ్రాసిన లేఖ ఇండియా ప్రభుత్వం పరిశీలనలో వున్నదని ప్రధాని నెహ్రూ లోకసభలో చెప్పారు.

చైనా ప్రభుత్వం ఇండియా ఒకచోట కొత్తగా సైనిక స్థావరాన్ని నెలకొల్పినట్టు ఆరోపిస్తూ ఆ ప్రాంతానికి హాంగ్ షాన్ టూ అని పేరుపెట్టింది.

మ్యాప్ లో ఎక్కడా ఆ పేరుగల

(మిగతా 6 వ పేజీలో)

2,50 వేల టన్నుల అమెరికా గోధుమ

దిగుమతికి భారత ప్రభుత్వం యోచన

న్యూఢిల్లీ, జూన్ 20— రెండు లక్షల ఏభై వేల టన్నుల అమెరికా గోధుమను దిగుమతి చేయడానికి భారత ప్రభుత్వం తలపెట్టిందని, నేటి లోకసభ సమావేశంలో కేంద్ర ఆహార, వ్యవసాయశాఖ ఉపమంత్రి శ్రీ ఎ. ఎమ్. థామస్ శ్రీ పి. సి. బరూహా ప్రశ్నకు వ్రాత పూర్వకంగా ఇచ్చిన సమాధానంలో తెలియజేశారు.

పి. ఎల్ 480 క్రింద వచ్చే జులై లేక ఆగస్టు మాసాలలో గోధుమ దిగుమతి చేయబడుతు దని ఆసమాధానంలో పేర్కొన్నారు.

ఇండియన్ కరెన్సీని దేశం వెలుపల అక్రమంగా చెలామణిలో పెట్టడానికి ప్రయత్నించిన నేరానికి జోసఫ్ లీ హారిసన్ అనే ఒక అమెరికన్ జాతీయునికి ఒక ఏడాది కఠిన జెయిలు శిక్షను విధిస్తూ సబ్ డివిజన్ మేజిస్ట్రేట్ శ్రీ ఎన్. ఎల్. కాకర్ తీర్పు చెప్పినట్టు న్యూఢిల్లీ వార్త.

1962 జూన్ 21 గురువారం
శ్రీ శుభకృతునామ సంవత్సర
జ్యేష్ఠ బహుళ చవితి
చవితి : రా॥ 12-58
శ్రవణం : రా॥ 10-49
వర్జ్యం : రా॥ 2-35 నుంచి 4-6 వరకు

* * *

1962 జూన్ 22 శుక్రవారం
శ్రీ శుభకృతునామ సంవత్సర
జ్యేష్ఠ బహుళ పంచమి
పంచమి : రా॥ 10-49
ధనిష్ఠ : రా॥ 9-28
వర్జ్యం: తె॥ 4-14 నుంచి 5-44 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసో మా జ్యోతిర్గమయ"

పరీక్షా ఫలితాలు

ఆంధ్ర విశ్వవిద్యాలయ ప్రాంతం ప్రీ యూనివర్శిటీ ఫలితాల ప్రకటనలో ఈ సంవత్సరం ఎందువల్లనో ఆలస్యం జరిగింది. స్కూలు ఫైనల్ ఫలితాలకు ముందుగానే వీటిని ప్రకటించడం పరిపాటి. ఈసారి అవి వెలువడినతర్వాత దాదాపు రెండు వారాలకుగాని వీటి ప్రకటన జరగలేదు.

ఏదో ప్రబలమైన కారణం లేకపోతే, ఈ విలంబన జరిగి వుండేదికాదు. ఆ కారణ మేదో మాకు తెలియదుగాని, ఆలస్యంగా ఫలితాలను ప్రకటించడంవల్ల విద్యార్థులు కొన్ని చిక్కులను, చికాకులను ఎదుర్కొనవలసివుంటుంది.

ఇతర యూనివర్శిటీలు తమ ప్రీ యూనివర్శిటీ ఫలితాలను ఇదివరలోనే ప్రచురించాయి. ఆ పరీక్షలో నెగ్గినవారు పైచదువులకు దరఖాస్తులు పెట్టుకొనడానికి ఒక గడువును యథాప్రకారంగా అవి నిర్ణయించాయి. ఈ సరికే ఆ గడువు పెక్కు యూనివర్శిటీలకు సంబంధించినంతవరకు దాటిపోయింది. అందువల్ల ఆంధ్ర యూనివర్శిటీ ప్రాంతంలో ప్రీ యూనివర్శిటీ పరీక్షలో కృతార్థుడైన విద్యార్థి మరొక యూనివర్శిటీలో ప్రవేశించడానికి వీలులేకపోవచ్చు. ఢిల్లీ, అలిఘర్, లక్నో, వారణాసి, నాగపూర్ వరకు ఉన్నత విద్యకై ఆంధ్ర విశ్వవిద్యాలయ ప్రాంతానికి చెందిన వారు వెళ్లడం కద్దు. ఇట్టి ఆలోచనలు చేసిన వారందరికి ఈ సంవత్సరం ఆశాభంగం తప్పక పోవచ్చు.

తాము ఆలస్యంగా పరీక్ష ఫలితాలను ప్రకటించడం అనివార్యమైనందున పై చదువులకు దరఖాస్తుల గడువును కొంత హెచ్చించవలసిందిగా ఆంధ్ర విశ్వవిద్యాలయంవారు తక్కిన యూనివర్శిటీల వారిని, కనీసం మన రాష్ట్రంలోని మిగిలిన రెండు యూనివర్శిటీలను, కోరడంవల్ల కొంత ప్రయోజనం వుండవచ్చు. ఈ సూచనను వారు పరిశీలించగలరని, ఇకముందు ప్రీ యూనివర్శిటీ ఫలితాల ప్రకటనలో విలంబన జరగకుండా తగు చర్యలను గైకొనగలరని ఆశిస్తున్నాము.

పరీక్షా ఫలితాల ప్రకటన విషయంలో రాష్ట్ర విద్యాశాఖాధికారులకు సయితం మేమొక సూచన చేయగోరుతున్నాము. స్కూలు ఫైనల్ ఫలితాలను ప్రకటించే సందర్భంలో పరీక్షలలో "కాపీ" చేయడం, ఒకరికి బదులు మరొకరు పరీక్షలకు హాజరు కావడం మొదలైన అక్రమ చర్యలు జరిగినట్టు అనుమానించిన పరిస్థితిలో కొంతకాలంపాటు ఆయా విద్యార్థుల పరీక్షా ఫలితాలను ప్రకటించకుండా తొక్కి పట్టడం సమంజసమే. కాని, ఎస్. ఎస్. ఎల్. సి. రిజిష్టర్ తమకు సకాలంలో చేరలేదని, చేరినా ఎక్కడనో చిక్కుకొనిపోయి కన్పించడం లేదని పరీక్షలలో కృతార్థులైన విద్యార్థుల నంబర్లను ప్రకటించపోవడంమాత్రం భావ్యం కాదు.

విద్యార్థులు తమ పరీక్షా ఫలితాలకై ఎంతో ఆసక్తితో, ఆతురతతో ఎదురు చూస్తూవుంటారు. ఫలితాలు వెలువడిననాడు తమ నంబర్ పత్రికలలో కనబడకపోయేసరికి వీరు - ముఖ్యంగా, తాము పరీక్షలో నెగ్గగలమని గట్టిగా నమ్మినవారు - ఎంతగానో బాధపడతారు. ఆ క్షణంలో వారు పొందే ఆశాభంగం, అది కలిగించే ఆవేదన - వారి లేత మనస్సులను శాశ్వతంగా గాయపరచవచ్చు. ఇతర దుష్పరిణామాలు కూడా తప్పకపోవచ్చు. పత్రికలలో తన నంబర్ లేకపోవడాన్ని చూచి, మనస్సు పూర్తిగా వికలమైపోయిన విద్యార్థి ఆత్మహత్య చేసుకొనడం, ఆ తర్వాత కొన్ని రోజులకు ఏదో పొరపాటువల్లనే అతడి నంబర్‌ను ప్రకటించక పోవడం జరిగినట్టు రుజువు కావడం-ఇట్టి విషాద సంఘటనలు కొన్నింటిని గురించి వివిధ ప్రాంతాలనుంచి మనం వినడం లేదా?

వేలాది విద్యార్థుల పరీక్షా ఫలితాల ప్రకటన సందర్భంలో ఎంత జాగ్రత్తగా వున్నా, ఏవో కొన్ని పొరపాట్లు జరగవచ్చు. దీన్ని మేము కాదనము. కాని, ఎస్. ఎస్. ఎల్. సి. రిజిష్టర్ కనబడక పోవడాన్ని పోలిన స్వల్ప కారణాన్ని పురస్కరించుకొని, పరీక్షలో నెగ్గిన విద్యార్థుల నంబర్లను కూడా తొక్కి పెట్ట నక్కరలేదు. కనీసం ఇకముందైనా ఇట్టి చర్యకు స్వస్తి చెప్పగలరనే విశ్వసిస్తున్నాము.

అగ్ని ప్రమాదాలు

మొత్తంపై చూస్తే ఈ సంవత్సరం కృష్ణా గోదావరీ మండలాలలో యెండలు తక్కువే పడమటి గాడ్పులు అసలే లేవని అనలేముగాని, అవి అంతగా నిప్పులు చెరగలేదు. అయినా, ఈ ప్రాంతంలో ఈ సంవత్సరం జరిగి నన్ని అగ్ని ప్రమాదాలు మున్నెన్నడు జరగలేదేమో!

ఒక్క కృష్ణాజిల్లాలోనే పోయిన రెండు నెలలలో కనీసం రెండు వందల అగ్ని ప్రమాదాలైనా జరిగినట్టు మాకు చేరుతున్న వార్తలనుబట్టి అంచనా వేయవచ్చు. మొన్న ఒక్కనాడే — 18 వ తేదీని - పదకొండుచోట్ల ఈ ప్రమాదం సంభవించింది ఇంతకంటె కూడా విడ్డూరం, — మొన్న ఒక ఘోరమైన అగ్ని ప్రమాదానికి లోనైన ఉయ్యూరులోనే తిరిగి నిన్న అంతకంటె కూడా దారుణమైన ప్రమాదం జరగడం!

మొన్నటి ప్రమాదంలో 150 యిళ్ళు కాలిపోయినవి, 20 పుట్ల ధాన్యం తగలబడిపోయింది, ఒక వృద్ధురాలు ప్రాణాలను కోల్పోయింది, 40 వరకు పశువులు నష్టమైనాయి నిన్నటి ప్రమాదంలో నష్టం మరింత హెచ్చు. దీనిలో దగ్ధమైపోయిన గృహాల సంఖ్య రెండు వందలకు పైగా. ఆస్తి నష్టం కొన్ని లక్షలు. ఇంతేకాక, ఈ రెండవ ప్రమాదంలో తండ్రి, కొడుకు లిద్దరు తమ నిండు ప్రాణాలను కోల్పోయారు. మంటలలో చిక్కుకొన్న తన ఆరేండ్ల కొడుకును కాపాడుకొనడానికై వెళ్ళిన తండ్రి ఆ మంటలకు తానుకూడా ఆహుతి అయిపోయాడు! ఎంత హృదయ విదారకమైనది ఈ దుస్సంఘటన!

వరసగా రెండు రోజులలో ఉయ్యూరులో అతి ఘోరమైన రెండు అగ్ని ప్రమాదాలు జరగడాన్ని "దైవిక సంఘటన"గా త్రోసి వేయడానికి వీలులేదు. మొదటి ప్రమాదంలోని అగ్ని శేషమే రెండవదానికి కారణమైందా? మొదటి ప్రమాదంలో జరిగిన విశేష నష్టాన్నికూడా మించిపోయిన దాన్ని రెండవ ప్రమాదంలో నివారించడం సాధ్యం కాలేదా? అయితే ఎందువల్ల? ముందుముందు ఇట్టి దుస్సంఘటనలను నివారించడానికి, కనీసం వీటి ద్వారా కలిగే నష్టాన్ని తగ్గించడానికి ఏయే చర్యలను గైకొనాలి? ఇట్టి విషయా లన్నింటిని నిర్ణయించడానికి ఒక విచారణ సంఘాన్ని నియమించ వలసిందిగా రాష్ట్ర ప్రభుత్వానికి మా మనవి.

ఈ విచారణ సంఘం ముఖ్య కర్తవ్యం, — దోష నిర్ణయం కానక్కరలేదు. ఎవ్వరి దోషం లేకుండానే అగ్ని ప్రమాదాలు జరగవచ్చు. ముఖ్యంగా కావలసింది- అగ్ని ప్రమాదాల నివారణకు, అవి సంభవించినప్పుడు ఆస్తి నష్టాన్ని, ప్రాణ నష్టాన్ని పరిమితం చేయడానికి ఏయే చర్యలను తీసుకొనవలెనో నిర్ణయించడం.

ఉయ్యూరు అగ్ని బాధితుల సహాయార్థం కృష్ణా జిల్లా కలెక్టర్ పదిహేను వేల రూపాయలు మంజూరు చేయగా, కె. సి. పి. లిమిటెడ్ వారు అయిదువేల రూపాయలు విరాళ మిచ్చినట్టు వింటున్నాము. సకాలంలో ఈ సహాయం జరిగినందుకు మేము సంతోషిస్తూనే, మరింతగా ఈ అగ్ని బాధితులను ఈ కష్ట కాలంలో ఆదుకొనవలసిందిగా ప్రభుత్వానికి, వదాన్యులకు కూడా విజ్ఞప్తి చేస్తున్నాము.

రాష్ట్రంలో సహకార వ్యవసాయ సంఘాలు

వాటి కృషి పరిశీలనకై ప్రత్యేక సంఘం నియామకం సూచనకు మంత్రి తిరస్కృతి

హైదరాబాద్, జూన్ 20—

రాష్ట్రంలో 12 సంయుక్త సహకార వ్యవసాయ సంఘాలు, 27 సమష్టి సహకార వ్యవసాయ సంఘాలు వున్నవని, వాటిలో మూడువేల మందికి సభ్యత్వం కలదని ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడు ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో వెల్లడించారు.

ఈ సంఘాలకు గత అయిదు సంవత్సరాలలోను ఋణాలు, సబ్సిడిలరూపంలో ప్రభుత్వం 2.31 లక్షల రూపాయలను ఖర్చుచేసిందని ఆయన తెలియజేశారు.

ఆ సంఘాలు పనిచేస్తున్న తీరును, వాటి కృషిని అంచనావేయడానికి ఒక పరిశీలక సంఘాన్ని నియమించవలెనని ప్రతిపక్ష సభ్యుడుచేసిన సూచనను ఆర్థికమంత్రి త్రోసిపుచ్చారు.

కొన్ని సంవత్సరాల క్రితం సహకార వ్యవసాయంపై ఒక సలహాసంఘాన్ని ప్రభుత్వం ఏర్పాటుచేసిందని ఆయన వెల్లడించారు. ఆ సలహాసంఘం సహకారసంఘాలకు ప్రతిరోజూ సలహాలిస్తున్నదని, అవసరమైతే సహాయం చేయవలసిందిగా ప్రభుత్వానికి సిఫారసుచేస్తున్నదని ఆయన చెప్పారు.

సహకార వ్యవసాయ సంఘం

కృష్ణాజిల్లా వైవాక గ్రామంలో ఒక సహకార వ్యవసాయ సంఘం ఏర్పాటు చేయవలెనన్న ప్రతిపాదన కలదని శ్రీ బ్రహ్మానందరెడ్డి మరొక ప్రశ్నకు సమాధానమిచ్చారు.

ఈ సహకార సంఘానికి 150 ఎకరాల భూమిని కేటాయించడానికి ప్రత్యేకించారని కూడా ఆయన చెప్పారు.

అమెరికా కొత్త వాతావరణ ఉపగ్రహం

కేప్‌కెనవరల్, జూన్ 20— వాతావరణ పరిశోధనకై అమెరికా నిన్న 'టైరాస్ 5' ఉపగ్రహాన్ని విజయవంతంగా ప్రయోగించింది.

ఇంగ్లండ్, ఉత్తరయూరప్, సోవియట్ యూనియన్‌కు చెందిన విస్తృతప్రాంతాలు, ఉత్తర కెనడాలలోని వాతావరణాన్ని పరిశోధించడానికి ప్రయోగించిన ఉపగ్రహాలలో ఇది మొదటిది.

న్యూఢిల్లీ జూన్ 19— బ్రిటిష్ కామన్‌వెల్త్ సంబంధాల మంత్రి శ్రీ డంకన్ శాండిస్ నేడిక్కడ నుంచి లాహోర్‌కు బయల్దేరి వెళ్ళారు. విదేశాంగ శాఖ స్టేట్ మంత్రి శ్రీమతి లక్ష్మీమీనన్, సమష్టి మార్కెట్‌లో ఇండియా రాయబారి శ్రీ కె. బి. లాల్, పాకిస్తాన్ దౌత్య ప్రతినిధి ప్రభృతులు శ్రీ శాండిస్‌కు విమానాశ్రయంలో వీడ్కోలిచ్చారు.

లడక్ పరిస్థితి

[1 వ పేజీ తరువాయి]

వలసి వస్తున్నదని, ఈ విషయంలో సభవారికి హామీ ఇవ్వాలని స్పీకర్ అన్నారు.

దానికి శ్రీ నెహ్రూ సమాధానమిస్తూ నేటి పత్రికలలో పతాక శీర్షికలతో వెలువడిన వార్తలు నిన్న లోకసభ ముందుంచిన ఉత్తర ప్రత్యుత్తరాల ఆధారంగా వెలువడినవన్నారు.

లడఖ్ ప్రాంతంలో రెండువైపులా గస్తీ వున్నదని ఆయన తెలిపారు.

రాజ్యసభలో శ్రీ నెహ్రూ ప్రకటన

నేడు రాజ్యసభలో కూడా శ్రీ వాజపాయ్ చైనావారు కొత్తగా దురాక్రమణలు జరిపారా అని ప్రశ్నించగా ప్రధాని నెహ్రూ లోకసభలో చేసిన మాదిరి ప్రకటననే ఇక్కడ కూడా చేశారు.

విదేశ వ్యవహారాలశాఖ స్టేట్‌మంత్రిణి శ్రీమతి లక్ష్మీమీనన్ మాట్లాడుతూ ఒక చైనా పోలీసు గస్తీదళం నాయకుడు, మరొక చైనా జాతీయుడు లాంగ్జూకు దక్షిణానగల ఒక గ్రామంలోకి ప్రవేశించి తిరిగి వెళ్ళిపోయినమాట నిజమేనని అయితే దీనిని దండయాత్రగా పేర్కొనడానికి వీలులేదని అన్నారు.

ఈ విషయమై ఆందోళన పడవలసిన అవసరం లేదని ప్రధాని నెహ్రూ కూడా తెలిపారు.

ఒరిస్సా ముఖ్యమంత్రిపై అభియోగం

దర్యాప్తు విషయమై రాజ్యసభలో వాదోపవాదాలు

న్యూఢిల్లీ, జూన్ 19—ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీ పట్నాయక్ విదేశీమారకద్రవ్యం నిబంధనలను ఉల్లంఘించారని వచ్చిన అభియోగంపై దర్యాప్తు జరుగుతున్నదని, అయితే ఈ దర్యాప్తులో ఇంతవరకు ఏవిషయం కనుగొనబడలేదని, దర్యాప్తు త్వరలో ముగుస్తుందని కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ మురార్జీదేశాయ్ నేడు రాజ్యసభలో తెలియజేశారు.

శ్రీ ఎ. బి. వాజ్‌పాయ్: ''దర్యాప్తు సందర్భంలో లండన్, కలకత్తాలలోగల రెండు విదేశకంపెనీల పేరు మాఫీ చేయబడిన విషయం నిజమేనా? ఈ విషయమై దర్యాప్తు జరుపబడినదా?''

ఆర్థికమంత్రి: ఆ విషయమై మేము దర్యాప్తు జరిపాము. కాని ఏమి కనుగొనబడలేదు.

శ్రీ భూపేష్‌గుప్తా: గౌరవనీయులైన మంత్రిగారు ఏమికనుగొనని పక్షంలో ఆవిషయమై ఆయన దర్యాప్తు కొనసాగించడం దేనికి?

ఆర్థికమంత్రి: మేమింకా దర్యాప్తు కొనసాగించిన యెడల దర్యాప్తుకు గల అవకాశాలన్నీ హరించిపోయి. ఆది పూర్తిగా అసత్యమని తేలగలదని.

అభియోగం విషయమై ''నాకేమీ కనుపించలేదని ఆర్థికమంత్రి బహిరంగంగా ప్రకటించడం సమంజసమేనా అని శ్రీ భూపేష్‌గుప్తా ప్రశ్నించగా, ఆర్థిక మంత్రి సమాధానమిస్తూ, దర్యాప్తు సంఘం తన నివేదికను అందజేయడంలో విపరీతమైన జాప్యం చేసిందని, ఈ జాప్యమే తమలో అనుమానాలు రేకెత్తడానికి దారితీసిందని సభ్యులు అనక పోయిన పక్షంలో తాను ప్రకటన చేసివుండేవాడిని కానని చెప్పారు.

శ్రీ ఆరోరా: ఈ దర్యాప్తు కేవలం ప్రతిపక్షాలను సంతృప్తిపరచడానికే జరుపబడుతున్నదా?

ఆర్థికమంత్రి: ఆత్మసంతృప్తి కొరకు అని సమాధాన మిచ్చారు.

మిగ్ విమానాల కొనుగోలు సమస్య

ప్రభుత్వ స్థాయిలో చర్చలు జరగలేదని రాజ్యసభలో ప్రధాని నెహ్రూ ప్రకటన

న్యూఢిల్లీ, జూన్ 20—

రష్యన్ మిగ్ విమానాల కొనుగోలు విషయంలో ప్రభుత్వస్థాయిలో చర్చలు జరగలేదని ప్రధాని నెహ్రూ నేడు రాజ్యసభలో చెప్పారు.

అయితే భారత ఇంజనీర్లు ప్రాథమిక పరిశీలనలు జరిపిన తర్వాత వాటిని కొనుగోలు చేయవలె నన్న ఉద్దేశం కలిగిందని కూడా ఆయన చెప్పారు.

శ్రీ భూపేష్‌గుప్తా ప్రశ్నపై వచ్చిన అనుబంధ ప్రశ్నలకు సమాధానమిస్తు ఆయన ఇలా అన్నారు:

"తాను మిగ్ విమానాలను విక్రయించడానికి సిద్ధంగా వున్నట్టు సోవియెట్ ప్రభుత్వం తెలియ జేసిందన్న అభిప్రాయం శ్రీ గుప్తాకు ఎందుకు కలిగిందో నాకు అర్థం కావడం లేదు మన "సూపర్‌సానిక్" విమానాలకు యంత్రాలు కొనుగోలు చేయడానికి మన ఇంజనీర్లు రష్యా వెళ్ళారు అయితే రష్యన్ ఇంజన్లు మన 'సూపర్ సానిక్' విమానాలకు సరిపోవని ఇంజనీర్లు తెలుసు కున్నారు. తర్వాత మన ఇంజనీర్లు మిగ్ విమానాల విషయమై దర్యాప్తు చేశారు. వారు ఇండియా వచ్చిన తర్వాత ప్రభుత్వానికి ఆ విషయం తెలియ జేశారు. మిగ్ విమానాలను విక్రయించడానికి సోవియెట్ ప్రభుత్వం తన సంసిద్ధతను ప్రకటించలేదు. అయితే ఈ విషయమై మన ఇంజనీర్లు కొన్ని ప్రాథమిక పరిశీలనలు జరిపారు. అప్పటినుంచి ఈ సమస్యపై పెద్ద చర్చ ప్రారంభ మైనది.''

సోవియెట్ ప్రభుత్వం తన సంసిద్ధతను ప్రకటించ నప్పుడు అమెరికా, బ్రిటన్‌లు దానిపై ఎందుకు గొడవ చేయవలసి వచ్చింది అని శ్రీ భూపేష్ గుప్తా ప్రశ్నించారు ఈ సమస్యపై మాట్లాడడం అనుచితమని ప్రధాని నెహ్రూ కాంగ్రెస్‌కు చెప్పి వుండవలసిందని ఆయన అన్నారు.

శ్రీ నెహ్రూ: అది అనుచితమని నేను చెప్పలేదు. రష్యా తన సంసిద్ధతను తెలియ చేయలేదు. కాని వాటిని కొనుగోలు చేయవలెనని ఉద్దేశం వుంది. బ్రిటన్ తన వస్తువులను మనకు విక్రయించవలెనని ఆతురత చూపుతున్నది.

శ్రీ వాజ్‌పాయ్: ఇండియా ఆ విమానాలను కొనుగోలుచేస్తే, చైనాతో యుద్ధంవస్తే చైనాపై వినియోగించడానికి అనుమతిస్తారా?

శ్రీ నెహ్రూ: మనము ప్రమాదకర పరిస్థితులలోవున్నామని ఎప్పుడుభావిస్తే అప్పుడు వాటిని మనము వినియోగిస్తాము. ఇండియా వాటిని కొనుగోలుచేస్తే అవసరమైనప్పుడు వాటిని మనము ఉపయోగిస్తాము.

ఇండియాకు మిగ్ విమానాలు సరఫరా చేయడానికి, వాటిని ఇండియాలోనే తయారు చేయడానికి అవసరమైన సహాయం చేయడానికి రష్యా తన సంసిద్ధత ప్రకటించలేదని భావించవచ్చునా అని శ్రీ భూపేష్‌గుప్తా ప్రశ్నించారు.

ఈ విషయమై చర్చ జరపడం తనకు ఇష్టంలేదని ప్రధాని చెప్పారు మిగ్ విమానం విషయంలో సోవియెట్ ప్రభుత్వంకాని ఇండియాకాని ఎటువంటి సూచనలు చేయ లేదని, భారత ఇంజనీర్లు మాత్రం వారితో చర్చించి కేంద్ర ప్రభుత్వానికి తెలియజేశారని ప్రధాని అన్నారు.

అంతకు ముందు ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ మిగ్ విమానాలను కొనుగోలు చేసే హక్కు ఇండియాకు లేదని ఎవ్వరూ చెప్పలేదని, ఆ విధంగా చెప్పడానికి ఏ దేశానికి హక్కులేదని ప్రధాని స్పష్టపరిచారు.

గతంలో ఇండియా తన రక్షణ సామగ్రిని బ్రిటన్, అమెరికా, ఫ్రాన్సులనుంచి కొనుగోలు చేస్తున్నదని అందువల్ల ఆపద్ధతే కొనసాగవలెనని ఆ దేశాలు కోరుతున్నవని శ్రీ నెహ్రూ వివరించారు.

కాశ్మీర్ వివాదం - భద్రతా సంఘం చర్చల వివరాలు

(1 వ పేజీ తరువాయి)

కొత్త ప్రతిపాదనలు చేయడానికి, తీర్మానాలు ప్రవేశపెట్టడానికి గాని మార్చి 4 వ తేదీనుంచి జూన్ 18 వ తేదీ వరకు ఇచ్చిన వ్యవధి చాలని రష్యన్ ప్రతినిధి అన్నారు.

అంతకు పూర్వం కార్యక్రమ నిర్వహణపై జరిగిన చర్చలో రష్యన్ ప్రతినిధి మొరోజోవ్ మాట్లాడుతూ, ఈ సమస్యపై సోవియెట్ యూనియన్ తన ప్రధాన వైఖరి ఇదివరకే స్పష్ట పరిచిందని, ప్రస్తుత చర్చ అవసరమని, ఉపయోగకరమని తాము భావించడం లేదని ఆయన ప్రకటించారు.

రష్యా వీటో చేయవలసివచ్చే తీర్మానాన్ని ప్రవేశపెట్టడానికి అమెరికా గట్టి కృషి చేయగలదని పాకిస్తాన్ భావిస్తున్నట్టు కొన్ని వర్గాలవారు తెలియజేశారు.

ఇండియా వాదానికి రుమేనియా పూర్తి మద్దత్తు

రుమేనియా ప్రతినిధి ప్రొఫెసర్ హసెగాను ఇండియాను పూర్తిగా సమర్థించారు.

ఇదివరకటి భద్రతా సంఘం చర్చతో ప్రస్తుత సమావేశాన్ని పోల్చిచూస్తే ఏ విషయంలోను మార్పు కనిపించడం లేదని ఆయన అన్నారు. భద్రతాసంఘం అత్యవసర ప్రాతిపదికపై కొత్తగా పరిశీలన జరపవలసిన సంఘటన లేవీ జరగలేదని ఆయన అన్నారు

భద్రతా సంఘం సరైన పరిష్కార మార్గాన్ని కనుగొనాలంటే ఇదివరలో జరిగిన చర్చలను పరిశీలించడం మాత్రమే తగదని, ప్రస్తుత యదార్థ పరిస్థితులను లెక్కలోకి తీసుకోవాలని కూడా ప్రొఫెసర్ హసెగాను ఉద్ఘాటించారు.

ఈ సమస్యను కేవలం న్యాయ విషయాల దృష్ట్యా చూస్తే.. ఇండియాతో 500 సంస్థానాల విలీనీకరణను ఏ విధంగా ప్రశ్నించడాలమో అదేవిధంగా ఇండియాలో జమ్ము-కాశ్మీర్ విలీనాన్ని ప్రశ్నించలేమని ఆయన ప్రకటించారు.

అటువంటి న్యాయ విషయాలను ప్రశ్నించ దలంచే ఇండియా, పాకిస్తాన్‌ల ఆచరణనే సవాలుచేయడం కాగలదని ఆయన అన్నారు.

పాకిస్తాన్ ప్రతినిధులు తమ వాదంలో కాశ్మీర్ ఇండియాలో విలీనంకావడానికి స్థానిక ప్రజల ఆమోదం లేదని, ఇప్పుడు కూడా ఆ సమైక్యం ప్రజల అభీష్టానికి ప్రాతినిధ్యం వహించడం లేదని పేర్కొన్నారంటూ రుమేనియా ప్రతినిధి ఇలా అన్నారు

"1948 నుంచి 1962 వరకు కాశ్మీర్ ప్రతిపత్తి ఏ విధంగా మారుతూ వచ్చిందో పరిశీలిస్తే, ఆ రాష్ట్రం ఇండియాలో అంతర్భాగమైనట్టు, రాష్ట్ర ప్రజలకు, మిగిలిన ప్రజలకు మధ్య సన్నిహిత సంబంధాలు ఏర్పడినట్టు స్పష్టంగా తెలుస్తుంది.

"ఇండియాలో విలీనం సమస్యపై రాష్ట్ర ప్రజల అభిప్రాయాన్ని తెలుసుకోవాలన్న వాదానికి 1948లో కొంత విలువ ఉన్నప్పటికీ, ఇప్పుడు ఆ వాదాన్ని తిరిగ ప్రవేశపెట్టడమంటే, యథార్థ విషయాలను విస్మరించడమే కాగలదు.

"1952, 1957, 1962 సంవత్సరాలలో జరిగిన ఎన్నికలలో ఇండియాలో కాశ్మీర్ విలీనం పట్ల రాష్ట్ర ప్రజలు తెలిపిన సమ్మతిని గమనించకపోవడం కాగలదు.

"ఈ ఎన్నికలలో ఓట్లు వేయడం ద్వారాను, కాశ్మీర్ ఆర్థిక, సాంస్కృతికాభివృద్ధికార్యక్రమాలలో ఉత్సాహంతో పాల్గొనడంద్వారా రాష్ట్రప్రజలు తమ జన్మభూమి ఇండియాలో అంతర్భాగంగా ఋజువు పరిచారు: ఋజువుపరుస్తున్నారుకూడా.

"అందుచేత కాశ్మీర్ రాష్ట్రం అధిపత్యాన్ని గురించి చర్చించడం న్యాయరీత్యా సమర్థనీయం కాదు.

"ఈ కారణాలవల్ల మన చర్చ పూర్తిగా నిరాధారమైనది. అనవసరమైనదిగా మేము భావిస్తున్నాము.

"ఈ విషయాలన్నింటి దృష్ట్యా సరాసరి సంప్రదింపులద్వారా పరిష్కారాన్ని సాధించడంలో ఇండియా, పాకిస్తాన్‌ల మధ్య ఏర్పడే చిక్కులను తొలగించడంలో భద్రతా సంఘం సాయ పడవచ్చు.

"అవాస్తవిక మార్గాల ద్వారా ఇతరులు ఇందులో చేయిదూర్చి, సమస్యను మరింత క్లిష్టతరం చేయరని మేము ఆశిస్తున్నాము.''

సైనిక కూటాలలో పాకిస్తాన్ సభ్యత్వాన్ని గురించి ఆయన ప్రస్తావించి, ఈ సైనిక కూటాలు దురాక్రమణ భావాలను సమర్థిస్తాయని విమర్శించారు.

అనేక శతాబ్దాలుగా పరాయి పాలనలో వున్న గోవా విమోచనను ఇండియా సాధించిన వెంటనే, సామ్రాజ్య దేశాలు దానిపై ఒత్తిడి తీసుకొని వస్తున్న తరుణంలోను ఈ సమస్యను చర్చకు తీసుకొని రావడం యాదృచ్ఛికమేనా అని ఆయన ప్రశ్నించారు.

కాశ్మీర్ వివాదాన్ని సామ్రాజ్యదేశాలు కృత్రిమంగా పెంపొందిస్తున్నాయని రుమేనియా ప్రతినిధి విమర్శించారు.

అరబ్ రిపబ్లిక్ ప్రతినిధి ఉద్ఘాటన

అసలే సున్నితంగా తయారైన ఈసమస్యను మరింత క్లిష్టతరం చేసేవిధంగా భద్రతాసంఘం వ్యవహరిస్తేఎట్టి ప్రయోజనం వుండదని సంయుక్త అరబ్ రిపబ్లిక్ ప్రతినిధి శ్రీ మహమ్మద్ రియాద్ ఉద్ఘాటించారు.

ఇరుపక్షాలకు ఆమోదయోగ్యం కాని ఎట్టి తీర్మానమైనా ఆచరణయోగ్యం కాదని శాంతియుతం పరిష్కార సాధనకై ఉభయ పక్షాలు తిరిగి చర్చలు ప్రారంభించడంలో సహాయం పడడమే భద్రతా సంఘం ప్రధాన బాధ్యతని ఆయన అన్నారు.

ఇండియా, పాకిస్తాన్‌లు తమపై వున్న బాధ్యతలను గుర్తెరిగి వ్యవహరించగలవన్న ఆశాభావాన్ని అరబ్ రిపబ్లిక్ ప్రతినిధి వ్యక్తపరిచారు.

ముస్లిం దేశాలన్నింటి మధ్య సమైక్యాన్ని సాధించడానికి ప్రెసిడెంట్ నాసర్ రాజకీయ ప్రణాళిక ఒక్కటే సాధనమని పేర్కొంటూ ముస్లిం విద్యార్థుల కాంగ్రెసు తీర్మానించిందని కయిరో వార్త.

పాకిస్తాన్‌లో అమెరికాకు ప్రత్యేక సౌకర్యాలు

న్యూయార్క్ పత్రిక కథనం

న్యూయార్క్, జూన్ 20 — పాకిస్తాన్‌లో అమెరికాకు కొన్ని ప్రత్యేక సౌకర్యాలు వున్నాయని, ఈ సౌకర్యాలకు సంబంధించిన సరైన వివరాలను రహస్యంగా వుంచారని "ది చికాగో సన్-టైమ్స్" విలేకరి ఫెడరిక్ కుహ్ కరాచీనుంచి పంపిన వార్తలో వెల్లడించారు.

కాశ్మీర్ వివాదంలో అమెరికా అనుసరిస్తున్న వైఖరికి ఇది ఒక ప్రధాన కారణమని, సమితిలోని కొందరు దౌత్యపరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నట్టు తెలియవచ్చింది

ఈ ప్రత్యేక సౌకర్యాలలో కొన్ని పాకిస్తాన్ ఆక్రమణలోని కాశ్మీర్ ఉత్తర ప్రాంతంలో వున్నాయిట.

పాకిస్తాన్‌నుంచి యు-2 గూఢచారి విమాన ప్రయాణాలను అప్పటి ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ రద్దు చేశారని, అయినప్పటికి అమెరికా గూఢచారి చర్యలకు పాకిస్తాన్ ఇంకా 2 వ స్థావరంగా వున్నట్టు కనుపిస్తున్నదని ఆ విలేకరి పేర్కొన్నారు.

మైసూర్ లెజిస్లేచర్ కాంగ్రెసు పార్టీ

నాయకుడుగా శ్రీ నిజలింగప్ప ఏకగ్రీవంగా ఎన్నికయ్యే సూచన

బెంగుళూరు, జూన్ 20—మైసూరు ముఖ్యమంత్రి శ్రీ ఎస్. ఆర్. కంఠి రాజీనామా చేయడంవల్ల ఈ నెల 21 వ తేదీన జరగనున్న లెజిస్లేచర్ కాంగ్రెసు పార్టీ నాయకుని ఎన్నికలో తాము అనుసరించవలసిన వైఖరిని గురించి చర్చించడానికి బెట్టీ వర్గం నిన్న ఇక్కడ సమావేశమైనది.

పార్టీ క్షేమస్సు దృష్ట్యా నాయకుని ఎన్నిక ఏకగ్రీవంగా జరగవలెనని ఆ సమావేశంలో నిర్ణయించారు. బెట్టీ వర్గం మైసూర్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఎస్. నిజలింగప్ప అభ్యర్థిత్వాన్ని బలపరచ వచ్చునని అనుకొంటున్నారు.

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి మైసూరు లెజిస్లేచర్ పార్టీ నాయకత్వం ఎన్నికను జరపవచ్చు.

మైసూరు అసెంబ్లీకి ఇటీవల జరిగిన ఉపఎన్నికలో శ్రీ నిజలింగప్ప ఎన్నికైనారు.

తూర్పు పాకిస్తాన్‌లో అవామీ లీగ్ ప్రముఖుడు, మాజీ మంత్రి షేక్ ముజిబుర్ రహ్మాన్‌ను జెయిలు నుంచి జూన్ 18 వ తేదీ సాయంకాలం విడుదల చేసినట్టు ఢాకా వార్త.

మద్రాసు, వాల్తేరులమధ్య కొత్త ఎక్స్‌ప్రెస్ రైలు

త్వరలో ఏర్పాటు కానున్నట్టు రైల్వేమంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, జూన్ 20 — వచ్చే కొద్ది మాసాల కాలంలో మద్రాసు - వాల్తేర్‌ల మధ్య ఒక ఎక్స్‌ప్రెస్ రైలును కొత్తగా ప్రవేశ పెట్టనున్నారు.

దక్షిణ రైల్వేకు సంబంధించిన పార్లమెంటు ఇష్టాగోష్ఠి సంప్రదింపుల సంఘం సభ్యుల సమావేశంలో రైల్వేల మంత్రి శ్రీ స్వర్ణసింగ్ నిన్న ఈవిషయాన్ని తెలియజేశారు.

ఈ సంఘం గత సారి సమావేశంలో చేసిన సూచనలపై తీసుకున్న చర్యలను గురించి దక్షిణ రైల్వే జనరల్ మేనేజర్ శ్రీ హెచ్. డి. సింగ్ సభ్యులకు వివరించారు.

సేలం - బెంగుళూరు రైల్వే లైను విషయంలో తుది సర్వే పూర్తి కావస్తున్నదని, ఆటు పిమ్మట నిర్మాణం పని ప్రారంభం కాగలదని సభ్యులకు తెలుపబడింది.

ఎత్తునుంచి గాలిలో అణ్వస్త్ర పరీక్ష

అమెరికా రెండవ యత్నం వైఫల్యం

హానోలులు, జూన్ 20— ఎత్తునుంచి వాతావరణంలో అణ్వస్త్ర ప్రయోగం జరపడానికి ఇక్కడ అమెరికా చేసిన రెండవ ప్రయత్నం విఫలమైనట్టు తెలియవచ్చింది.

బొంబాయిలో పెనుగాలి

బొంబాయి, జూన్ 20 — [illegible] కొంకణ్ ప్రాంతంలో ఉధృతంగా వీచి దక్షిణ గుజరాత్ ప్రాంతానికి పురోగమిస్తున్నట్టు కొలాబా వాతావరణ పరిశోధన సంస్థ నిన్న ఇక్కడ ప్రకటించింది.

పశ్చిమ తీరంలో కచ్ మండలి. నావికులు సముద్రంలో వేటకు పోరాదని హెచ్చరిస్తూ, మున్ను తుపాను ప్రమాదం తెలియజేసే సంకేతాలను సూచించారు.

నిన్న ఉదయంనుంచి బొంబాయి నగరంలో [illegible] పెద్ద జల్లులు పడుతున్నాయి.

తృతీయ ప్రణాళికలో రైళ్ల ద్వారా హెచ్చు రవాణా

అదనంగా 120 కోట్ల రూపాయలు కేటాయించవలెనని రైల్వేశాఖ అభ్యర్థన

న్యూఢిల్లీ, జూన్ 20—

తృతీయ ప్రణాళిక ఆఖరునాటికి బొగ్గు, తదితర వస్తువుల రవాణా అవసరాలను తీర్చడానికి అవసరమైన అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణకు, వ్యాగన్‌ల కొనుగోలుకు 120 కోట్ల రూపాయలు అదనంగా కేటాయించ వలసిందిగా రైల్వేశాఖ కోరిందని ఉపమంత్రి శ్రీ షా నవాజ్‌ఖాన్ నేడు లోకసభలో ధ్రువపరిచారు.

శ్రీ ఎస్. సి. సామంతా ప్రశ్నకు సమాధానమిస్తూ రవాణా అవసరాలను ప్లానింగ్ కమిషను పరిశీలించిందని, ఆ అవసరాల ఆధారంగా తమ కార్యక్రమాలను రూపొందించు కొనవలసిందిగా రైల్వే శాఖను కోరిందని ఆయన చెప్పారు.

అనుబంధ ప్రశ్నలకు సమాధానమిస్తూ, తృతీయ ప్రణాళికలో రైల్వేలకు కొన్ని లక్ష్యాలను నిర్ణయించారని, ఆ లక్ష్యాలను అనుగుణంగా రైల్వేశాఖ పథకాలను రూపొందించిందని ఉపమంత్రి వివరించారు. రైల్వేశాఖ అదనంగా అభివృద్ధి పథకాలను నిర్వహించాలంటే అదనపు నిధులను కేటాయించడం అవసరమని ఆయన తెలియ జేశారు.

తృతీయ ప్రణాళికలో 24 కోట్ల టన్నుల సరుకు రవాణా చేయడానికి రైల్వేశాఖ పథకాలను రూపొందించిందని ఉపమంత్రి చెప్పారు.

దానిని ప్రస్తుతం 25 కోట్ల టన్నులకు పెంచవలెనని నిర్ణయించబడిందని ఆయన చెప్పారు, బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను 9.7 కోట్ల టన్నుల నుంచి 10.1 కోట్ల టన్నులకు పెంచవలెనని వుంటుందని శ్రీ షానవాజ్‌ఖాన్ చెప్పారు. దీనిలో కొంత బొగ్గు రవాణా సముద్రం ద్వారా జరుగుతుందని బొగ్గుగనులనుంచి ఓడరేవుల వరకు రైల్వేలు విద్యుదీకరణ చేయాలని మంత్రి వివరించారు. ఈకార్యక్రమాల నిర్వహణకు అదనపు సొమ్ము అవసరమని ఆయన చెప్పారు.

రైల్వేశాఖ కోరిన అదనపు సొమ్మును కేటాయిస్తే తమ రవాణాలక్ష్యాలను రైల్వేలు నెరవేర్చగలవన్న విశ్వాసాన్ని ఆయన వెలిబుచ్చారు.

అదనంగా సొమ్ము లభించకపోతే హాల్దియా పోర్టుప్రాజెక్టు నిర్మాణం దెబ్బ తింటుందా అని శ్రీ ఇంద్రజిత్‌గుప్తా ప్రశ్నించగా అదనపు సొమ్ముకు దానికి సంబంధం లేదని మంత్రి సమాధానమిచ్చారు.

ఆంధ్ర విశ్వవిద్యాలయం ప్రీ-యూనివర్సిటీ పరీక్షా ఫలితాలు

వాల్తేరు, జూన్ 20—

1962 ఏప్రిల్ నెలలో జరిగిన ప్రీ-యూనివర్సిటీ పరీక్షలలో ఈ క్రింది రిజిష్టరు నంబర్లుగల అభ్యర్థులు ఉత్తీర్ణులైనట్లు ఆంధ్ర యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రకటిస్తున్నారు:

ఫస్ట్ క్లాస్‌లో ఉత్తీర్ణులు

5 8 17 25 42 49 52 69 73 75
79 94 98 137 190 248 562 69 90 611
13 14 16 21 31 35 720 828 37 61 86
88 906 10 35 63 64 75 83 87 96 97
99.

1000 22 48 62 66 81 1190 1207
1391 1622 31 33 50 56 59 68 96 98
1701 9 20 28 30 36 40 68 1819 49
80 82 1975

2 31 41 2259 79 94 2309 15 21
41 43 48 61 64 70 97 2401 09 14 30
32 34 36 46 47 51 57 59 63 74 78 92
96 97 501 25 96 604 22 43 930 34 37
38 42 48 68 89

3085 86 90 94 3102 15 19 28 45 48
57 66 78 3201 02 17 24 29 47 58 59
73 3307 09 41 57 86 3414 18 21 3566
80 84 96 600 01 09 12 13 30 33 52
73 87 92 722 50 56 58 64 65 94 816
38 42 954

4014 60 478 80 773 83 92 817 29
30 37 44 46 58 901 08 16 31 32 33
51 68 81

5043 5186 5261 5810 12 15 16
22 30 32 39 40 53 57 61 72 76 79
82 84 5906 09 13 34 41 54 55 56 62

6042 49 66 82 87 6131 6683 96
97 99 6715 33 46 47 52 81 82 88
6863 6979 86

7002 04 06 22 26 40 51 53 57 59
62 64 65 67 68 75 7102 05 06 18 32
43 49 57 64 81 7203 36 48 7527
7630 38 39 46 51 53 7916 18 70

8013 8183 89 91 95 8203 18 19 31
33 34 43 59 69 83 92 97 8302 23 24 27
29 31 42 8490 8513 84 8796 8820 22
38 8917

9013 37 38 43 44 47 63 67 76
80 81 89 90 9208 33 84 91 9377 85
93 9434 43 56 62 69 79 85 91 9534
58 65 78 89 9611 29 47 56 9710

10203 12 22 23 46 50 10312 14
15 17 46 48 53 68 72 75 77 80 88
10501 10603 05 06 25 26 35 41 49
10730 61 82

11029 30 33 to 38 40
41 to 49 53 56 59 61 64 66 to 72
74 78 79 80 81 83 84 85 86 87 90
91 92 93 94 95 96 97 98 99 11100
01 to 05 08 09 11 12 14 15 17
19 to 25 28 29 30 33 34 35 37 to 56
58 61 62 64 66 68 69 70 71 73 to
86 88 89 91 92 93 94 95 11205 06
08 15 20 24 28 29 45 61 68 71 72 75
77 78 81 82 86 88 92 95 97 11306
08 09 12 22 26 29 31 32 40 44 45 48 49
50 60 66 69 83 84 91 94 11400 11 15 24
33 36 40 41 55 93 11502 03 04 09 10 11
14 17 23 32 34 65 74 11667 68 69 70
11755 56 66 67 86 92 99 11807 45 73
75 80 99 11914 18 30 32 37 38 53 57
64 70 75 80 83 85 86 92

12030 12212 15 74 12661 94 12702
09 12 24 25 27 65 12813 16 32 47 51
13028 13386 91 93 95 96 97 99 13421
27 30 44 46 47 48 13507 34 37 39
79 13870 13914.

సెకండ్ క్లాస్‌లో ఉత్తీర్ణులు

10 16 23 27 37 45 48 77 82 91
126 41 57 221 50 86 88 564 78 79
82 96 606 17 23 28 29 701 14 18 19
43 49 58 61 822 46 87 92 98 915 16
28 39 42 47 94 98

1026 29 40 95 1109 66 69 98 99
1227 82 1624 55 88 89 1707 12 22 23
56 87 92 1802 20 23 39 48 62 70 72
78 83 92 1920 57 59

2003 26 36 43 21 27 38 44 54
62 72 90 98 2303 11 12 14 31 33 36
40 50 53 62 67 72 81 84 2407 20 28
50 53 65 77 87 90 91 95 98 99 2504
06 14 39 40 42 88 91 2624 27 39 41
57 63 84 93 2702 20 34 2935 40 41
45 51 64 69 70 76 77 83 87 96 97 98

3001 11 12 18 19 23 37 38 46
51 53 64 87 98 3144 47 55 65 80
3227 45 68 3310 25 97 3415 20 25
3539 86 92 3617 21 26 31 41 55 61
77 91 3705 14 23 80 81 82 93 3809
14 15 40 54 74 77 94 3917 28 36 37
58 89

4001 02 03 07 25 51 55 61 64
4108 34 41 72 4201 17 74 89 90 92
96 4505 06 11 18 25 42 47 53 58 66
4610 18 24 29 41 68 84 4778 79 86
4824 28 33 75 83 94 99 4902 18 37
38 40 65 84 86 96 99

5016 19 21 31 51 56 71 87 5131
77 5201 28 33 34 39 53 56 67 78 92
5320 53 5442 75 5809 23 25 34 42
44 45 52 54 55 56 62 67 78 88 89
5911 27 28 36 38 49 58 71 92

6019 22 29 32 54 74 79 98 6101 14
17 42 51 55 58 60 73 6209 29 90
345 70 6688 89 91 94 95 6701 05 20
26 49 51 57 76 87 6800 01 14 18 65
69 6981

7044 7116 21 22 37 44 52 71 72
80 86 7219 24 25 31 35 41 42 51 76
96 7323 36 47 54 81 7402 35 43 45
70 99 7503 08 52 74 94 7603 11 20
29 50 55 56 57 7851 64 77 87 88 92
7914 25 27 28 56 57 58 80 8174
85 87 8239 51 58 79 83 95 8313 26
39 40 89 90 97 8405 15 24 35 40 58
60 71 86 98 99 8501 05 07 09 11 20
28 30 61 82 92 8637 65 66 8786 91
8804 07 09 42 65 74 75 76 92 8900

9011 15 29 32 46 78 83 93 94
9100 20 43 44 49 50 62 69 99 9214
25 34 50 53 54 55 62 76 85 94 9387
92 99 9423 39 48 50 52 65 68 81 82
84 86 90 94 9509 11 40 49 58 73 77
88 91 97 9604 12 34 37 50 58 88 89
9700 13 31 42 46 83 90 9845 9930

10181 10200 02 13 25 47 68 71
86 92 10303 16 64 72 92 10512 18
31 44 67 70 79 10611 42 48 50 52 68
84 10713 41 43 48 49 60 95 10809
52 53 65 71 75

11032 39 50 52 60 63 65
11076 89 11107 10 16 27 31 60 99
11225 30 33 48 54 55 59 60 63 65
66 67 70 73 74 76 84 85 87 93
11300 14 16 17 18 41 43 54 61 63
68 70 72 74 75 76 79 81 85 87 88
89 90 92 93 97 99 11461 03 05 06
09 10 13 16 18 20 21 26 28 34 37 42
43 46 59 61 66 67 69 70 73 75 76 80
83 86 87 88 89 90 92 94 97 98 500
01 05 06 07 12 13 15 20 21 22 24
25 26 29 31 35 41 49 51 54 62 63
64 70 71 77 78 88 90 603 16 17
21 25 37 42-A 48 71 74 78 80 751 75
83 85 806 28 41 44 76 84 90 93
94 905 07 10 51 52 65 69 74 77
84 94 97

12012 40 41 45 61 69 75 76 79
83 85 87 101 04 09 26 28 30 39
49 54 58 64 213 25 98 376 652 55
64 66 95 704 26 37 56 58 62 776 90
95 99 800 02 20 29 38 46 54 55 57
78 79 87 96 985 85 90 98

13016 20 49 63 65 78 131 36 39
45 388 405 24 28 33 34 42 53 60 62
65 66 67 82 518 20 21 25 26 52 61
66 70 99 603 56 57 62 79 83 735 38
869 74 87 95 905 19 28 31 32 36 37.

థర్డ్ క్లాస్

7 9 13 14 15 39 41 44 46 50 54
56 61 62 63 67 70 72 80 83 85 88 93
99 110 13 18 24 32 39 40 50 52 65
71 72 75 78 81 86 92 93 209 11 23
26 27 30 33 40 44 45 47 55 56 59
63 65 73 74 75 76 82 83 84 87 89
90 92 95 300 15 16 19 22 27 29 33
34 38 42 43 45 51 52 61 69 71 76
80 83 548 49 54 55 56 58 59 65 70
71 72 74 77 83 84 87 92 95 97
99 600 01 03 04 10 12 15 18 19 20
25 27 32 33 34 36 37 46 48 49 50 53
54 56 57 59 61 64 69 71 to 74 80 81
85 94 97 98 705 13 16 17 21 28 32 35
38 46 47 52 53 64 826 30 36 39 40
43 51 59 63 66 67 71 74 80 84 94
96 900 24 33 34 40 49 50 51 53 59
62 69 71 74 85 90 93

1010 13 17 20 23 24 25 28 33
34 39 43 52 53 55 58 60 61 64 70
72 74 75 78 80 82 83 89 91 97 to
1100 03 04 07 19-23 24 28 33 36 37
39 40 42 44 47 49 51 57 59 60 61
64 68 74 75 78 79 81 87
92 93-A 96 1201 06 08 09 11 12 23
28 32 34 40 41 42 44 48 56 58 60
63 66 72 79 85 93 94 to 97 1308 09
13 35 36 38 42 44 45 48 49 54 56
61 65 66 67 69 70 72 73 75 79 1620
30 32 38 to 42 45 46 52 58 60 62
65 67 71 72 74 75 81 85 90 93 94
1700 05 08 13 17 21 26 29 31-A 35
48 49 53 57 76 77 79 97 98 1805 09
10 24 44 47 52 54 55 61 65 75 76
81 93 97 98 1901 14 17 21 25 37 46
81 93

2022 28 29 30 40 49 50 2213 16
20 22 26 28 29 30 35 37 39 41 45
46 51 52 53 58 64 66 73 74 76 78
85 88 91 2300 06 10 13 16 to 20 25
26 28 29 30 32 39 42 45 47 51 54
56 58 59 63 66 71 80 82 83 86 89
93 94 95 96 2400 04 05 10 11 12 17
18 19 23 25 26 29 35 38 40 42 43
44 49 52 54 56 66 69 75 76 80 82
83 84 85 86 94 2502 03 07 11 16 31
32 34 43 44 45 49 53 56 58 59 61
65 66 78 84 85 89 93 94 99 2601 07
08 13 14 18 25 28 31 32 36 46 47
53 56 61 62 65 68 72 77 81 83 85
86 89 97 98 2701 03 04 11 12 14 16
17 19 21 to 24 27 29 33 36 38 41
46 47 2931 32 33 36 39 43 46 47 50
54 56 58 59 61 63 71 72 74 75 78
79 80 81 82 85 86 88 90 91 92 93
94 95 99

3000 02 04 05 07 08 09 10 13 to
17 20 21 22 24 26 29 36 41 42 43
45 47 49 50 54 to 60 62 63 3100 04
07 10 30 31 43 50 56 62 63 67 71 83
91 3205 06 11 12 21 22 26 38 41
49 64 70 74 83 87 99 3300 04
21 24 37 45 47 58 59 61 68 69
77 79 82 83 87 93 94 95 99 3413 19
23 24 28 3537 41 45 50 51 57 60 63
64 68 70 76 77 79 3615 16 18 19 20 23
27 37 42 43 49 53 54 59 60 63 68 69
71 72 75 79 86 90 93 95 97 3701 04
07 16 17 25 26 30 41 43 47 48 51 52
53 55 57 66 67 69 70 71 72 76 77 79
87 90 92 96 97 99 3803 04 05 07 08
10 13 19 20 22 23 26 28 to 31 33 36
41 44 45 56 60 61 63 66 70 to 73 76
79 82 90 96 97 3900 to 03 07 10 11
14 15 16 18 21 24 27 29 43 48 to 51
55 61 63 65 71 73 75 78 82 85 86
90 92 93 99

4000 18 19 22 23 28 30 33 34 36
37 42 47 49 50 57 63 65 66 67 69
71 72 73 75 to 78 80 84 86 88 89 93
94 96 4100 01 02 03 10 14 16 18
19 20 24 26 35 38 39 40 46 49 62
ఖట్మండూ, జూన్ 19—జపాన్‌లోని హొక్కాయిడో యూనివర్సిటీకి చెందిన పర్వతారోహణ బృందం హిమాలయాలలోని ఛామ్‌లాంగ్ (24012 అడుగుల ఎత్తు) శిఖరాన్ని విజయవంతంగా అధిరోహించినదని నేపాల్ విదేశాంగశాఖ నేడిక్కడ ప్రకటించింది.

ఛామ్‌లాంగ్ శిఖరం ఎవరెస్టు ప్రాంతంలోని అమాదబ్లాముకు తూర్పుగా వుంది. జపనీస్ బృందంలోని సభ్యులొకరు, ఒక షేర్పా మే 31 వ తేదీన శిఖరాగ్రాన్ని చేరినది విదేశాంగ శాఖ తెలియజేసింది.

నైఋతి ఋతుపవనాలు కొంకణప్రాంతంలో బాగావ్యాపించి దక్షిణ గుజరాత్ ప్రాంతంవైపుకు పయనిస్తున్నవని కొలాబా పరిశోధనాలయం ప్రకటించింది.

మైనర్ ఇరిగేషన్ పథకాలు

అమలులో ఉన్నత ప్రమాణాలను సాధించి రాష్ట్రాలకు అదనపు సౌకర

న్యూఢిల్లీ, జూన్ 19— నేడి ప్లానింగ్ కమిషన్‌కు కేంద్ర ఆహార సాయ మంత్రిత్వ శాఖకు మధ్య స్థాయిలో జరిగిన చర్చలలో చిన్న నీటిపారుదల పథకాల అమలును, వి సరఫరాను, ఎరువుల వినియోగాన్ని చేయడానికి అవసరమయిన చర్యల నిర్ణయం జరిగింది.

చిన్న తరగతి నీటిపారుదల అమలు విషయంలో ఉన్నత ల సాధించిన రాష్ట్రాలకు బృహత్పథ నిర్వహించే నిమిత్తం అనుమతి ని అదనపు నిధులను కేటాయించాల నిర్ణయం జరిగినట్లు తెలుస్తున్నది.

ప్రణాళికకు పశ్చి జర్మనీ సహాయ

10 కోట్ల మార్కుల అడ్వా మంజూరుకు అంగీకా

బాన్, జూన్ 20— ఇండియా పంచవర్ష ప్రణాళిక రెండవ సంవ తాను చేస్తున్న సహాయ కార్యక్ర గాను పదికోట్ల మార్కుల ముందు జూను చేయడానికి పశ్చిమ జర్మనీ రించినట్లు విదేశాంగ ప్రతినిధి నిన్న ఇక్కడ తెలియజేశారు.

ఉద్యోగులు - ఉద్యోగా

హైదరాబాద్, జూన్ 18— అసిస్టెంట్ రేడియో ఇంజనీర్ శ్రీ సత్యనారాయణరావు సెలవునుంచి తిరిగి రాగానే నెల్లూరులో అసిస్టెంట్ రేడియో ఇంజనీరుగా నియమించారు.

డాక్టర్ జి. సోమసుందరంను విశాఖపట్నంజిల్లా ఆరోగ్యశాఖ అధికారిగా నియమించారు.

కొవ్వూరులో ఆఫిషియేటింగు డిప్యూటీ పోలీసు సూపరింటెండెంట్ శ్రీ కె. ఛానుకరరావును హైదరాబాద్ సి. ఐ. డి. ప్రత్యేక శాఖకు బదిలీ చేశారు.

హైదరాబాద్ సి. ఐ. డి. ప్రత్యేక శాఖలో ఆఫిషియేటింగు డిప్యూటీ పోలీసు సూపరింటెండెంట్ శ్రీ పి. సూర్యారావును కొవ్వూరు బదిలీ చేశారు.

విశాఖపట్నం పోలీసు సూపరింటెండెంట్ శ్రీ పి. వి. క్రిష్ణమాచార్యులును నెల్లూరు బదిలీ చేశారు.

పోలీసు సూపరింటెండెంట్ శ్రీ సి.ఎం. రాధాక్రిష్ణన్‌నాయర్ సెలవునుంచి రాగానే [illegible]లో గుంటూరు బదిలీ చేశారు.

గుంటూరులో పోలీసు సూపరింటెండెంట్ శ్రీ టి. పొన్నయ్యను హైదరాబాద్‌లో డిప్యూటీ పోలీసు కమిషనర్‌గా నియమించారు.

పోలీసు సూపరింటెండెంట్ శ్రీ మహేంద్రరెడ్డి సెలవునుంచి రాగానే ఖమ్మం బదిలీచేశారు.

కరీంనగర్ పోలీసు సూపరింటెండెంటు శ్రీ సి.కె. రెడ్డికి అధికంగా మరి పదిరోజుల పాటు సెలవు మంజూరు చేశారు.

వరంగల్ రేంజి డిప్యూటీ పోలీస్ ఇన్స్పెక్టర్ జనరల్ కరీంనగర్ పోలీసు సూపరింటెండెంట్ బాధ్యతను ప్రత్యేకంగా నిర్వహిస్తారు.

చిత్తూరులో సహకారసంఘాల డిప్యూటీ రిజిస్ట్రారు శ్రీ ఎన్. శ్రీనివాసులుకు 22 రోజులపాటు సెలవు మంజూరు చేశారు.

హైదరాబాద్ ఆంధ్ర ప్రదర్శనశాల మాజీ డైరక్టరు శ్రీ పి. ఎస్. రావ్‌ను అదిపులపై చీఫ్ కన్సర్వేటరుగా నియమించారు.

విశాఖపట్నం ప్రాంతీయ రవాణాశాఖ అధికారి శ్రీ కె. హైదర్ అలిఖాన్‌ను కడపకు బదిలీచేశారు. కడపలో ప్రాంతీయ రవాణాశాఖ అధికారి శ్రీ కె. వెంకటప్పయ్య శాస్త్రిని విశాఖపట్నం బదిలీ చేశారు.

హైదరాబాద్ పట్టణం మేజిస్ట్రేట్ శ్రీ వి. భాస్కరరాజును శ్రీకాకుళం జిల్లా సెషన్స్ జడ్జీగా నియమించారు. శ్రీకాకుళం జిల్లా సెషన్స్ జడ్జి శ్రీ తారాచంద్ గుప్తాను నిజామాబాద్ జిల్లాకు బదిలీ చేశారు.

నిజామాబాద్ జిల్లా సెషన్స్ జడ్జి శ్రీ వి. రామలాల్ కిషన్‌ను హైదరాబాద్ స్మాల్‌కాజస్ కోర్టులో చీఫ్ జడ్జిగా నియమించారు.

హైదరాబాద్ స్మాల్ కాజస్ కోర్టులో చీఫ్ జడ్జి శ్రీ హమీద్‌ఖాన్‌షబ్బీర్‌ను నల్గొండ జిల్లా సెషన్స్ జడ్జిగా నియమించారు.

నల్గొండ జిల్లా సెషన్స్ జడ్జి శ్రీ జి. రామయ్య చౌదరిని హైదరాబాద్ సిటీ సివిల్ కోర్టులో ఫస్ట్ అడిషనల్ చీఫ్ జడ్జిగా నియమించారు.

హైదరాబాద్ సిటీ సివిల్ కోర్టులో ఫస్ట్ అడిషనల్ చీఫ్ జడ్జి శ్రీ కె. అబ్దుర్ రహమాన్ ఖాన్‌ను కడప జిల్లా సెషన్స్ జడ్జిగా నియమించారు

కడప జిల్లా సెషన్స్‌జడ్జి శ్రీ వి. ఎస్. లాలమోహనరావును తూర్పుగోదావరిజిల్లాకు బదిలీ చేశారు, తూర్పుగోదావరిజిల్లా సెషన్స్ జడ్జి శ్రీ నందగిరి వెంకటరావును గోదావరి బదిలీ చేశారు.

పశ్చిమగోదావరి జిల్లా సెషన్స్ ఎం. రామమూర్తిని మహబు జిల్లాకు బదిలీ చేశారు.

కర్నూలుజిల్లా అడిషనల్ సె శ్రీ శంకర్‌ప్రసాద్‌ను హైదరాబాద్ సివిల్ కోర్టులో సెకండ్ అడిష జడ్జిగా నియమించారు

హైదరాబాద్ సిటీ సివిల్ సెకండ్ అడిషనల్ చీఫ్‌జడ్జి శ్రీ నరసింహాచార్యులును నెల్లూరు జిల్లా జడ్జిగా నియమించారు

నెల్లూరు జిల్లా అడిషనల్ సె శ్రీ జి. గురుమూర్తిరావును హై సిటీ చీఫ్ మాజిస్ట్రేట్‌గా నియమిం

పశ్చిమగోదావరి జిల్లా అడిషనల్ జడ్జి శ్రీ ఎల్. జగదీశ్వరరావును బదిలీచేశారు.

శ్రీ సి. [illegible] నుంచి తిరిగిరాగానే కరీంనగర్ సెషన్స్ జడ్జిగా నియమించారు

ఫిషరీస్ అసిస్టెంట్ డైరెక్టరు శాస్త్రిని అదిలాబాద్ జిల్లా బదిలీచేశా

కరీంనగర్ జిల్లా మంథనిలో [illegible] అసిస్టెంట్ శ్రీ కె [illegible] సెలవునుంచి తిరిగిరాగానే తిరిగి విలో నియమించారు

డిప్యూటీ కలెక్టరు శ్రీ పి. [illegible]యణయ్య సెలవునుంచి తిరిగిరాగా, రావుపేట నాగార్జునసాగర్ స్పెషల్ డిప్యూటీ కలెక్టరుగా వారు.

నరసరావుపేట, నాగార్జున ప్రాజెక్టుకు సంబంధించిన స్పెషల్ కలెక్టరు శ్రీ ఎం. రామసింగ్‌ను రం రెవిన్యూ డివిజనల్ ఆఫీసరు చేశారు.

హైదరాబాదులోని సహకార రిజిస్ట్రారు ఆఫీసులో డిప్యూటీ శ్రీ టి. ఎన్. కృష్ణమూర్తికి 27 పాటు సెలవు మంజూరుచేశారు

టౌన్‌ప్లానింగు డైరెక్టర్ ఆ పరిపాలనాధికారి స్థానం రద్దు చేసి ఆ స్థానంలో ఉన్న శ్రీ ఎన్. ఆ ఇషాక్‌ను మునిసిపల్ అడ్మి డైరెక్టరు ఆఫీసులో అసిస్టెంట్ వేశారు.

హైదరాబాద్ కార్పొరేషన్ అసిస్టెంట్, మెడికల్ ఆఫీసరు అబ్దుల్‌జలీల్‌ఖాన్ రాజీనామా చడమైనది.

కాకినాడలో అసిస్టెంట్ మా ఆఫీసరు శ్రీ ఎ. సుబ్రహ్మణ్యం రులో వ్యవసాయ శాఖకుచెందిన అభివృద్ధి విషయాల అధికారిగా చారు.

బాపట్ల వ్యవసాయకళాశాలలో ఫిజియాలాజిస్టు శ్రీ ఎం. సత్య మూర్తికి 20 రోజులపాటు సెలవు చేశారు.

బాపట్ల వ్యవసాయకళాశాలలో యాలాజిస్టు శాఖలో అసిస్టెంట్ సత్యనారాయణమూర్తి ప్లాంట్ లాజిస్టు బాధ్యతలను ప్రత్యే హిస్తారు.

బాపట్ల వ్యవసాయకళాశాలలో మాలజీలో అసిస్టెంట్ శ్రీ పేరాజుకు 30 రోజుల సెలవు మంజూరు చేశారు.

[మిగతా 5 వ పేజీలో

ఉయ్యూరులో తిరిగి ఘోర అగ్నిప్రమాదం

రెండువందల ఇళ్లు పరశురామప్రీతి: తండ్రి, కొడుకుల దుర్మరణం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) విజయవాడ జూన్ 19—

నేటి ఉదయం ఉయ్యూరులో తిరిగి ఘోరమైన అగ్ని ప్రమాదం సంభవించింది. రెండు వందల గృహాలు పరశురామప్రీతి అయినవి. ఒక గృహంలో తండ్రి, కొడుకులు మరణించారు.

ఈ ప్రమాదం వల్ల సుమారు లక్షన్నర రూపాయల నష్టం సంభవించివుంటుందని అంచనా వేస్తున్నారు.

నిన్న ఉదయం ఉయ్యూరులో జరిగిన ప్రమాదంలో 150 ఇళ్ళు దగ్ధం కావడం, ఒక వృద్ధురాలు మృతి చెందడం పాఠకులకు విదితమే. ఆ ప్రమాదంలోనే 40 పశువులు మరణించడం, సుమారు 20 పుట్ల ధాన్యం కాలిపోవడం జరిగింది.

ఆ ప్రమాదం జరిగి 24 గంటలు కూడా కాకుండానే తిరిగి ఇంతటి ఘోరప్రమాదం సంభవించడం వుయ్యూరు ప్రజలనే కాక, ఈ జిల్లా ప్రజానీకాన్ని కూడా భయభ్రాంతం చేసింది.

జిల్లా ఫైర్ ఆఫీసర్ శ్రీ టి.హెచ్. రంగారావు, విజయవాడ ఫైర్ స్టేషన్ ఆఫీసర్ శ్రీ మంచిన గోపాలకృష్ణయ్య, లీడింగ్ ఫైర్మన్ శ్రీ కె. జి. శాస్త్రి మంటలను అదుపులోకి తేవడానికి ప్రయత్నిస్తున్నారు.

నిన్న కృష్ణా జిల్లా అరుగోలనులో జరిగిన అగ్ని ప్రమాదంలో పదకొండు ఇళ్ళు దగ్ధమైనవి. ధాన్యం కూడా నష్టమైనది కాని వివరాలు తెలియవు. మొత్తం 60 వేల రూపాయల నష్టం జరిగి వుంటుందని అంచనా వేస్తున్నారు

పాకిస్తాన్ నుంచి రావలసిన బాకీ

మొత్తం ఎంతో తుదినిర్ణయం జరుగలేదని మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, జూన్ 19—దేశవిభజనకు ముందు విభజన తర్వాత పాకిస్తాన్ నుంచి రావలసిన ఖచ్చితమయిన మొత్తం ఎంతో తుది నిర్ణయం జరుగలేదని ఆర్థిక మంత్రి శ్రీమురార్జీ దేశాయ్ నేడు లోకసభలో చెప్పారు.

పాకిస్తాన్ చెల్లించవలసిన మొత్తం 50 వార్షిక వాయిదాలపద్ధతి పై చెల్లించవలసి వుంది. అయితే 1952 నుంచి ఇప్పటివరకు పాకిస్తాన్ 10 వార్షిక వాయిదాలను చెల్లించలేదని ఆయన అన్నారు.

ధరవరలు

బులియన్ మార్కెట్

విజయవాడ, జూన్ 20—

విజయవాడలో:	
బంగారం పాట్లా (10 గ్రాములు)	127-50
,, మూసా	127-25
సవరన్	101-50
వెండి 1 కి॥ గ్రా॥	216-00
,, 10 గ్రా॥	2-20
మద్రాసులో: బంగారం రెడీ	128-15
ఫార్వర్డ్	126-15
సవరన్	100-00
వెండి 1 కి 11 గ్రా	219-50
వెండి 10 గ్రా	2-25
కలకత్తాలో: వెండి రెడీ	215-36
వెండి ఫార్వర్డ్	215-36
సవరన్	101-50
బొంబాయిలో: బంగారం రెడీ	126-35
ఫార్వర్డ్	123-85
సవరన్	98-50
వెండి రెడీ	215-65
ఫార్వర్డ్	215-90

బొంబాయి మార్కెట్

ఆముదం	161-00
వేరుశనగ	213-75
అవిసెగింజలు	39-25
ప్రత్తిగింజలు	101-00

కొబ్బరికాయ ధరలు

విజయవాడలో: కొత్తవి వెయ్యి	180-00
పండువి ,,	202-00
అమలాపురంలో: కొత్తవి వెయ్యి	148-00
పండువి ,,	180-00
రాజమండ్రిలో	రు. 150-00
పాలకొల్లులో	రు. 148-00

అంబాజీపేట కురిడీకాయ ధరలు

గండేరా (1000 కి)	రు. 275-00
గండేరా చిన్నకాయ	రు. 230-00
గటగటా ,,	రు. 264-00

గోతాముల ధరలు

గోతాములు 100 కి: బి.టిల్యు.	140-00
ఫార్వర్డ్ జూన్	118-50
చారపండులు 10 కి:	118-00

వ్యవసాయ వస్తు ధరలు

విజయవాడ, జూన్ 20— విజయవాడ వ్యవసాయ మార్కెటింగ్ ఆఫీసరు నేడు అందజేసిన ఉత్పత్తిదారుల వద్దనుండి కొను గోలుచేయు టోకు ధరలు.

(ఒక క్వింటాల్: 100 కిలోగ్రాములు, లేక 220½ పౌనులు)

ధాన్యం

పంబర్లు:	విజయవాడ	43-81
,,	కాకినాడ	42-66
అక్కుళ్ళు:	విజయవాడ	37-00
,,	తాడేపల్లిగూడెం	37-17
,,	కాకినాడ	38-16
,,	ఆముదాలవలస	36-19
సన్నకృష్ణకాటుకలు:		
	తాడేపల్లిగూడెం	38-82
సన్నాలు:	ఆముదాలవలస	37-19
మొలగొలుకులు:	నెల్లూరు	46-00

మిల్లు బియ్యం

సన్నాలు:	విజయవాడ	62-50
,,	ఆముదాలవలస	61-75
అక్కుళ్ళు:	విజయవాడ	57-00
,,	తాడేపల్లిగూడెం	58-11
,,	కాకినాడ	57-00
,,	ఆముదాలవలస	59-00
సన్నకృష్ణకాటుకలు:		
	తాడేపల్లిగూడెం	64-86
పంబర్లు:	కాకినాడ	71-00
,,	చిత్తూరు	72-29
మొలగొలుకులు:	నెల్లూరు	73-75

వేరుశనగ

కాయలు:	విజయవాడ	59-75
,,	నంద్యాల	61-88
,,	ఆదోని	66-25
,,	విజయనగరం	60-47
పప్పు:	విజయవాడ	85-00
,,	నంద్యాల	86-25
,,	ఆదోని	88-00
,,	విజయనగరం	88-48
నూనె:	విజయవాడ	182-00
,,	నంద్యాల	167-50
,,	ఆదోని	174-50
,,	విజయనగరం	186-67

అపరాలు

కందులు:	విజయవాడ	42-00
,,	గుంటూరు	44-00
మినుములు:	విజయవాడ	76-00
,,	గుంటూరు	77-00
,,	ఆముదాలవలస	64-47
పెసలు:	విజయవాడ	65-00
,,	గుంటూరు	64-00
,,	ఆముదాలవలస	55-19
శనగలు:	విజయవాడ	46-00

బెల్లం

మొదటిరకం, అనకాపల్లి	---
మూడవరకం, ,,	---
మొదటిరకం, చిత్తూరు:	50-98
మూడవరకం, ,,	40-00

జీడిపప్పు

వేటపాలెంలో: అమెరికన్ రకం	454-55
,, దేశవాళీ	400-00
,, బద్దలు	395-45
,, ముక్కలు	309-09

నిమ్మకాయలు

విజయవాడలో 1000 కి	6-00
నుంచి	15-00

కర్నూలులో శ్రీ సంజీవయ్యకు అఖండ స్వాగతం

కర్నూలు, జూన్ 20 — అఖిలభారత కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ దామోదరం సంజీవయ్య నిన్న హైదరాబాద్ నుంచి ఇక్కడికి వచ్చినప్పుడు ఆయనకు అఖండ స్వాగతం ఇవ్వబడింది. ఈ స్వాగత కార్యక్రమంలో పాల్గొనే నిమిత్తం వేలాది ప్రజలు స్టేషన్‌కు వచ్చారు.

కర్నూలు పురపాలక సంఘంవారు శ్రీ సంజీవయ్యకు స్వాగతపత్రం సమర్పించారు. స్థానిక మునిసిపల్ హైస్కూలు ఆవరణలో ఈ కార్యక్రమం ఏర్పాటైంది. శ్రీ సంజీవయ్య 24 సంవత్సరాల క్రితం ఈ హైస్కూలులోనే ఎస్. ఎస్. ఎల్. సి ప్యాసయినారు.

"మీరు కాంగ్రెస్ అధ్యక్ష పదవికి ఎన్నిక కావడం మీ రాజకీయ విజ్ఞతకు, నిర్మాణ దక్షతకు నిదర్శనం. ఇది నిజంగా కర్నూలుకు గర్వకారణం" అని స్వాగతపత్రంలో పేర్కొనబడింది.

ఈ స్వాగతపత్రానికి శ్రీ సంజీవయ్య సమాధానమిస్తూ కాంగ్రెస్ ప్రతిష్ఠను ఇనుమడింప జేయడానికి తాను శక్తి కొద్దీ పాటుపడగలనని హామీ ఇచ్చారు.

తర్వాత శ్రీ సంజీవయ్యను 58 జతల ఎడ్లతో ఏర్పాటైన పూరేగింపుతో బహిరంగ సభకు తీసుకువెళ్ళారు.

గణపేశ్వరం దేవాలయాల ధర్మకర్త

పదవినుంచి శ్రీ మండల వెంకటస్వామి తొలగింపు

హైదరాబాద్ జూన్ 19—కృష్ణా జిల్లా దివి తాలూకాలోని గణపేశ్వరం గ్రామంలో గల శ్రీ గణపేశ్వరస్వామి, శ్రీ సంగమేశ్వర స్వామి దేవాలయాలకు ధర్మకర్తగా వుంటున్న పార్లమెంటు సభ్యులు (బందరు) శ్రీ మండల వెంకటస్వామిని ఆ పదవి నుంచి తొలగిస్తూ హిందూ దేవాదాయ ధర్మాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ ఉత్తర్వులు జారీచేశారు.

ఈ దేవాలయాల నిర్వహణకు శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయం (బందరు) ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు శ్రీ దాశరథన్‌ను నియమించారు.

పై రెండు దేవాలయాలకు శ్రీ వెంకటస్వామి 1946 నుంచి ధర్మకర్తగా పనిచేస్తున్నారు. ఈ దేవాలయాల నిర్వహణలో అక్రమ పద్ధతులు, దుర్వ్యయములకు సంబంధించిన పందొమ్మిది అభియోగాలు శ్రీ వెంకటస్వామిపై మోపబడినవి.

వివాహ మహోత్సవాలు

కాకినాడ, జూన్ 19— స్థానిక ప్రముఖ అడ్వొకేట్ శ్రీ ఎం. సత్యనారాయణగారి తృతీయ పుత్రిక చి॥సౌ॥ లక్ష్మి సోమిదేవమ్మకు శ్రీ ఇ సుబ్బయ్య శాస్త్రి (దుర్గాపూర్ ఉక్కు ప్యాక్టరీలో న్యాయాధికారి) కి జూన్ 14వ తేదీన వివాహం జరిగింది. పార్ సభ్యులు, అధికారులు, అనధికారులు వివాహానికి విచ్చేశారు.

* * *

భీమవరం, జూన్ 19- స్థానిక కళాశాల పరిపాలకవర్గం సభ్యులు శ్రీ గన్నాబత్తుల చినతాతయ్య అనే గోవిందరావుగారి తృతీయ పుత్రిక చి. సౌ. పుష్పావతికి హైదరాబాద్‌లో అడ్వకేట్ శ్రీ బి లక్ష్మణరావుకు జూన్ 13వ తేదీన వివాహం జరిగింది. ఈ సందర్భంలో శ్రీ కొండూరి నరసింహం (ఉగ్రశ్రీ) తాను రచించిన "పద్మనాయక భారతము"ను గోవిందరావు గారి సతీమణి స్వర్గీయ నాగరత్నం గారికి అంకితమిచ్చారు. శ్రీ గోవిందరావు- కృతిని స్వీకరించి శ్రీ "ఉగ్రశ్రీ"కి పది సెంట్లు స్థలాన్ని దానమిచ్చారు. ఈ సందర్భంలో అనేకమంది కవులు, పండితులు హాజరయ్యారు.

* * *

గూడూరు, జూన్ 19— ఆంధ్రప్రదేశ్ లెజిస్లేటివ్ కౌన్సిలు సభ్యులు, భారత లక్ష్మి బ్యాంక్ లిమిటెడ్ బోర్డు ఆఫ్ డైరెక్టర్సు ఛైర్మన్, గూడూరు మైకా పరిశ్రామికులు శ్రీ పొన్నలూరు వీర రాఘవ రెడ్డిగారు తమ పుత్రిక చి॥సౌ॥ సుమనమ్మను, మైకా ఎక్స్‌పోర్టరు శ్రీ సన్నపరెడ్డి కృష్ణా రెడ్డిగారి పుత్రుడు చి॥ శ్రీనివాసులు రెడ్డికి ఇచ్చి జూన్ 16వ తేదీన తిరుచానూరులో వివాహం జరిపారు. వివాహమహోత్సవానికి ప్రముఖ వ్యాపారస్థులు, అధికార, అనధికారులు, పార్లమెంటు సభ్యులు, శాసన సభ్యులు చాలామంది వచ్చారు. అనేకమంది ప్రముఖులు వధూవరులను ఆశీర్వదిస్తూ శుభ సందేశాలను పంపారు.

వధూవరులు ఇదివరలో పాశ్చాత్య దేశాలకు వెళ్ళి అన్ని ముఖ్య పట్టణాలను సందర్శించి వచ్చారు.

అమ్మకానికై రెండు లక్షల టన్నుల చక్కెర

న్యూఢిల్లీ, జూన్ 20-భారత ప్రభుత్వం మరో రెండు లక్షల మెట్రిక్ టన్నుల పంచదారను ఫ్యాక్టరీల వద్ద బహిరంగంగా అమ్మడానికి విడుదల చేసినట్టు నిన్న ఇక్కడ ఒక అధికార ప్రకటన వెలువడింది.



చిత్తూరు, హిందీ ప్రచారసభ నిర్వహించిన పరీక్షలలో ఉత్తీర్ణులైనవారికి బహుమతు లిస్తున్న రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి శ్రీ ఎ. బలరామరెడ్డి

తెలుగు నాటకరంగం: నేడు-రేపు

కాకినాడ సభలో వివరణ

కాకినాడ, జూన్ 20—నాటకరంగం అభివృద్ధి కావాలంటే, ప్రేక్షకుల అభిరుచి కూడ పెంపొందాలని, ప్రేక్షకులు రంగస్థలమునకు నాల్గవ గోడవంటివారని, ఉత్తమాభిరుచులు అలవరచుకోవాలంటే మన సంప్రదాయాల సర్వస్వానికి నిధి నిక్షేపాలుగా పనిచేసిన "భరతుని నాట్యశాస్త్రం, నందికేశ్వరుని అభినయదర్పణం, ధనంజయుని దశరూపకం" యిత్యాది గ్రంథాలలో చెప్పిన లక్ష్య లక్షణాలను అవగాహన చేసికోగల్గిన విజ్ఞానం ప్రజలకు అందుబాటులో ఉండాలని, ఇందు నిమిత్తం తెలుగు భాషలో "నాట్య విజ్ఞాన సర్వస్వం" మూడు పెద్ద సంపుటములుగా ప్రకటింపదలచిన అవసరాన్ని వెల్లడిస్తూ, జూన్ 9వ తేదీన కాకినాడ ఆంధ్ర కళా పరిషత్తువారు నిర్వహించిన "తెలుగు నాటకరంగం" ప్రారంభ మహా సభలో ప్రముఖ రచయిత శ్రీ శ్రీవాత్సవ ఉపన్యసించారు.

స్థానిక దివ్యజ్ఞాన సమాజం గౌతమ లాడ్జిలో ఈ సభ ఏర్పాటయింది. ఆంధ్ర కళా పరిషత్తు నిర్వహిస్తున్న కళా సాహిత్య గోష్ఠుల నిత్యకార్యకలాపములను వివరించి, "నూరేండ్ల తెలుగు నాటక రంగం" పై నిర్వహిస్తున్న సభా వివరములను పరిషత్ ప్రధాన కార్యదర్శి "కళాదర్శక" రమణశ్రీ వివరించారు.

శ్రీ రంగరాయ మెమోరియల్ మెడికల్ కాలేజి "పేడియాట్రిక్స్" శాఖాధ్యక్షులు, శిశువైద్య నిపుణులూ డాక్టర్ దిగుమర్తి వేణుగోపాలస్వామి సభ కధ్యక్షత వహించారు.

విద్వాన్ పారెపు వేంకటరత్నం గారి ప్రార్థనతో సభ ప్రారంభమయింది. ఆంధ్ర క్రిస్టియన్ కళాశాల (గుంటూరు) ఆంధ్రాధ్యాపకులు శ్రీ స్ఫూర్తిశ్రీ పరిచయోపన్యాసం గావించి శ్రీ వాత్సవగారిని సభికులకు ఎరుకపరచారు.

"తెలుగు నాటకరంగం: నేడు-రేపు" అనే అంశముపై సవిమర్శకంగా శ్రీ వాత్సవ ప్రసంగించారు. 1860 సంవత్సరంలో శ్రీ కోరాడ రామచంద్రశాస్త్రిగారి 'మంజరీ మధుకరీయము' మొదలు నేటివరకూ వేలకొలదిగా వచ్చిన నాటకములను పరామర్శ చేస్తూ, కందుకూరి వీరేశలింగం పంతులు, చిలకమర్తి లక్ష్మీనరసింహం, పానుగంటి లక్ష్మీనరసింహారావు, కాళ్ళకూరి నారాయణ రావుగారలు నాటక రంగాన్ని ఒక ప్రత్యేక సాధనగా ప్రయోగించి సంఘంలోని దురాచారములను, కుసంస్కారములను ఏవిధంగా విమర్శించి, సంఘాభ్యున్నతికి తోడ్పాటు వహించినదీ విశదీకరించారు. పాశ్చాత్య దేశాలలో 'జార్జిబెర్నార్డ్‌షా' మొదలైన రచయితలు ప్రత్యేక ప్రయోజనములను సాధింపడానికి, కౌన్సిలన్యాలను ఏవిధంగా ఉపయోగించినదీ, ప్రయోజనాత్మక నాటకం ఏవిధంగా ప్రచారంలోకి వచ్చింది సోదాహరణంగా చెప్పారు.

రేపటి రంగస్థలం గురించి శ్రీ వాత్సవ ప్రస్తావిస్తూ, ముమ్ముందు రంగాలంకరణకు, భవనాలకుకాక, సంప్రదాయాలకు, అభినయ నైపుణ్యానికి ఎక్కువ ప్రాధాన్యం లభించాలని వలయాకారమైన రంగస్థలం (చక్ర రంగం) ఇందుకు తోడ్పడుతుందని చెప్పారు.

డాక్టరు దిగుమర్తి వేణుగోపాలస్వామి గారు, తమ విదేశపర్యటనానుభవాలను విశదీకరిస్తూ, అమెరికాలోని నాటకసంస్థలగూర్చి వివరించారు.

ఆంధ్ర కళాపరిషత్తు వర్కింగ్ ప్రెసిడెంటు శ్రీ రోళ్ళ సీతారామయ్య నాయుడు గారు వందన సమర్పణ గావించారు.

మంత్రి శ్రీ చెన్నారెడ్డి ఢిల్లీ ప్రయాణం

హైదరాబాద్, జూన్ 20— రాష్ట్ర ప్లానింగు శాఖ మంత్రి డాక్టర్ ఎమ్. చెన్నారెడ్డి ఈ నెల 24వ తేదీ సాయంత్రం 6-45 గంటలకు ఇక్కడనుంచి విమానంలో బయలుదేరి ఢిల్లీ వెడతారు. 27వ తేదీ ఉదయం 9-25 గంటలకు హైదరాబాద్ తిరిగివస్తారు.

కొత్తగూడెంలో దుక్క ఇనుము ఫ్యాక్టరీ

ఆంధ్ర సిమెంట్ కంపెనీకి లైసెన్సు మంజూరుకు రాష్ట్ర ప్రభుత్వం సిఫారసు

అసెంబ్లీలో ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, జూన్ 20—

కొత్తగూడెంలో దుక్క ఇనుము కర్మాగారాన్ని స్థాపించడానికి ఆంధ్ర సిమెంట్ కంపెనీకి లైసెన్సు మంజూరు చేయవలసిందిగా కేంద్రానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సిఫార్సు చేసింది.

ఈ విషయాన్ని ముఖ్యమంత్రి శ్రీసంజీవరెడ్డి నేడు అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల సమయంలో వెల్లడించారు.

శ్రీ వి. విశ్వేశ్వరరావు ప్రశ్నకు ఆయన సమాధానమిస్తూ, "ఇండస్ట్రీస్ ఆఫ్ కలకత్తా అనుసంస్థ, శ్రీ ఎస్. ఆర్. వై. శివరామ ప్రసాద్‌లతో సహా ఆరు కంపెనీలు లైసెన్సుకు దరఖాస్తులు పెట్టాయని తెలిపారు.

ఈ దరఖాస్తులను కేంద్రానికి పంపుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఆంధ్ర సిమెంట్ కంపెనీకి లైసెన్సు మంజూరు చేయవలసిందిగా సిఫార్సు చేసిందని ముఖ్యమంత్రి తెలియజేశారు.

దుక్క ఇనుము కర్మాగారం స్థాపనకు ప్రభుత్వం సమాచారాన్ని సేకరించిందా అని అంతిమంగా ఉక్కు కర్మాగారంగా దానిని మార్చడానికి వీలుగా ఆ కర్మాగారాన్ని ఏర్పాటు చేస్తారా అని శ్రీ టి. నాగిరెడ్డి ప్రశ్నించారు.

అటువంటి ఉద్దేశం ప్రభుత్వానికి ప్రస్తుతం లేదని శ్రీ సంజీవరెడ్డి సమాధానమిచ్చారు.

దుక్క ఇనుము పరిశ్రమలో ఆంధ్ర సిమెంట్ కంపెనీ వారు నిపుణులా అని శ్రీ తెన్నేటి విశ్వనాథంగారు ప్రశ్నించగా సిమెంట్, ఉక్కు సులభంగా కలుస్తాయని ముఖ్యమంత్రి ఛలోక్తిగా అన్నారు.

విజయనగరం వద్ద సిమెంట్ ఫ్యాక్టరీ

శ్రీ బి. శ్రీరామమూర్తి అడిగిన ఒక ప్రశ్నకు ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి సమాధానమిస్తూ, విజయనగరం వద్ద సిమెంట్ ఫ్యాక్టరీ నెలకొల్పడానికి ఇండియా సిమెంట్ కంపెనీకి లైసెన్సు మంజూరు చేయడం జరిగిందని, ఇంకా ఆ ఫ్యాక్టరీ నిర్మాణ కార్యక్రమం ప్రారంభం కాలేదని తెలియజేశారు.

కొన్ని అనుబంధ ప్రశ్నలకు శ్రీ సంజీవరెడ్డి సమాధానమిస్తూ సముద్ర గర్భానికి మూడువేల అడుగుల ఎత్తున సున్నపురాయి లభించేచోట ఫ్యాక్టరీని నెలకొల్పవలెనన్నది కంపెనీ ఉద్దేశమన్నారు. రైల్వేలైను వేసిన తర్వాత ఫ్యాక్టరీని నిర్మిస్తే ఖర్చులు తగ్గగలవని అందువల్ల లైసెన్సుదారులు అలా చేయాలని భావిస్తున్నారని చెప్పారు.

ఈ కారణంవల్లనే దీని స్థాపనలో ఆలస్యం జరుగుతున్నదన్నారు.

ఏమైనా వచ్చే సంవత్సరాంతంనాటికి ఈ ఫ్యాక్టరీ నెలకొనగలదని తాము భావిస్తున్నా మన్నారు.

నిర్ణీత కాలంలోపల ఫ్యాక్టరీని స్థాపించకపోతే లైసెన్సు రద్దుచేయడం ప్రభుత్వ ఆచారం కాదా అని శ్రీ టి. నాగిరెడ్డి ప్రశ్నించగా ముఖ్యమంత్రి జవాబు ఇస్తూ సాధారణంగా జరిగే పద్ధతి అదేనని, అయితే పరిస్థితులను బట్టి కొన్ని మినహాయింపులు వుంటాయని అన్నారు.

బ్లాక్‌మార్కెట్‌లో సిమెంటు విక్రయించబడాన్ని గురించి ఒక సభ్యుడు ప్రస్తావిస్తూ ప్రభుత్వం సిమెంటు ఫ్యాక్టరీలను స్థాపించడం వాంఛనీయం కాదా అని ప్రశ్నించగా శ్రీ సంజీవరెడ్డి సమాధానం చెబుతూ వ్యక్తిగతంగా తాను ఇందుకు సుముఖుడనే నన్నారు.

నిజానికి నాగార్జునసాగర్ ప్రాజెక్టు వని ప్రారంభమైనప్పుడు ప్రభుత్వం రెండు సిమెంటు ఫ్యాక్టరీలను స్థాపించాలని తాను సూచించానని అయితే కేంద్రం ఆమోదించలేదని ఆయన తెలిపారు.

ప్రయివేట్ కళాశాలల స్వాధీనం సమస్య

యూనివర్శిటీ గ్రాంట్సు కమీషన్ ఉపాధ్యాయులకు పేర్కొన్న వేతనాలలో తమవాటాను చెల్లించలేని ప్రయివేట్ కళాశాలలను స్వాధీనం చేసుకొనే విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తుందని విద్యామంత్రి శ్రీ పి.వి.జి. రాజు ఒక ప్రశ్నకు సమాధానమిచ్చారు.

పబ్లిక్‌గార్డెన్సులో ఉన్న హైదరాబాద్ మ్యూజియంలో సమకాలీన చిత్రప్రదర్శనశాలను నిర్మించాలని ప్రభుత్వం నిశ్చయించిందని ఆయన మరొక ప్రశ్నకు సమాధానమిచ్చారు.

తెలంగాణా అవసరాలను తీర్చడానికి కేంద్ర ప్రభుత్వం హైదరాబాద్‌లో స్థాపించినటువంటి మరొక మెడికల్ స్టోర్సును స్థాపించే ప్రతిపాదన లేదని ఆరోగ్యమంత్రి శ్రీ శివరామప్రసాద్, శ్రీ వెల్లంకి విశ్వేశ్వరరావు ప్రశ్నకు సమాధానమిచ్చారు. అయితే ఆ స్టోర్సును మొత్తం రాష్ట్రం అవసరాలు తీరేవిధంగా విస్తరింప చేయవలెనని కేంద్రాన్ని ప్రత్తిడి చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు.

రెండు అప్రోప్రియేషన్ బిల్లులకు లోకసభ ఆమోదం

న్యూఢిల్లీ, జూన్ 20 — లోకసభ రెండు అప్రోప్రియేషన్ బిల్లులను ఆమోదించింది.

1859-60 ఆర్థిక సంవత్సరానికి అదనపు ఖర్చుకింద 4.8 కోట్ల రూపాయలను, అదే సంవత్సరంలో రైల్వేల అదనపు వ్యయం కింద 66 లక్షల రూపాయలను మంజూరు చేయాలని ఈ రెండు బిల్లులు కోరుచున్నవి.

[4 వ పేజీ తరువాయి]

పి. డబ్ల్యు. డి. అసిస్టెంట్ ఇంజనీరు శ్రీ ఎల్. బ్రహ్మానందరావును అదిలాబాద్ జిల్లా పరిషత్‌కు బదిలీ చేశారు.

అనంతపూర్ జిల్లా తలుపుల పంచాయితీ సమితి బ్లాకు డవలప్‌మెంట్ ఆఫీసరును చిత్తూరు జిల్లా పరిషత్తులో డిప్యూటీ సెక్రటరీగా నియమించారు.

హైదరాబాద్ గాంధి వైద్యకళాశాలలో మిడ్‌వైఫరీలో అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ శ్రీమతి ఎన్. లోకాదాయిని కాకినాడ వైద్య కళాశాలలో అబ్‌స్టెట్రిక్స్ రెసిడెంట్‌గాను, ప్రభుత్వ ఆసుపత్రిలో రెనికాల ఆస్టుగాను నియమించారు.

శ్రీయుతులు డాక్టర్ మోపర్తి కృష్ణారావు, కుర్నిల్ శ్రీ ధర్ డాక్టర్ ఉమ్మడి సుబ్బరామయ్య, డాక్టర్ మాఘాలేగం కుమారి, డాక్టర్ అజీజ్‌అహ్మద్, డాక్టర్ టి. శ్రీనివాసమూర్తి, డాక్టర్ శ్రీమతి ఎం ఉషారాణి, డాక్టర్ ఇ. గి. శ్రీనివాసరావు, డాక్టర్ వెంకటప్ప గలబా, శ్రీప్రేమకుమార్ లను ఆంధ్రప్రదేశ్ వైద్యశాఖలో తాత్కాలిక అసిస్టెంట్ సర్జన్లుగా నియమించారు.

మున్సిపాలిటీలు

[1 వ పేజీ తరువాయి]

తర్వాత మంత్రి బిల్లును రెండవ పఠనం కోసం ప్రతిపాదించారు.

అప్పుడు ప్రతిపక్షనాయకుడు శ్రీ సుందరయ్య ప్రసంగిస్తూ బిల్లు విషయంలో మంత్రిగారి సమాధానం చాలా అసంతృప్తికరంగా వున్నదని, ఆయన సమాధానంవల్ల ప్రతిపక్షం ఆరోపణలు నిజమని నిరూపణ అవుతున్నదని అన్నారు.

1961 వ సంవత్సరపు జనాభా లెక్కలను దృష్టిలోకి తీసుకొనకుండా విజయవాడలో వార్డుల పునర్విభజన ఎలా చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు.

ఇప్పుడు విజయవాడలో పురపాలక సంఘం లేదు. కనుక కనీసం నగరంలోని పెద్దలతోనైనా సంప్రదించి వుండవలసినదన్నారు.

శ్రీ సుందరయ్య మాట్లాడుతుండగా స్పీకర్ శ్రీ బి వి. సుబ్బారెడ్డి కలగ జేసుకొని శ్రీ సుందరయ్యగారు ఏ నిబంధనలను అనుసరించి రెండవ పఠనంలో చర్చ జరుపుతున్నారని ప్రశ్నించారు,

దానికి శ్రీ సుందరయ్య సమాధానమిస్తూ పార్లమెంటులో కూడా రెండవ పఠనంలో సాధారణ చర్చకు అవకాశం వున్నదని, క్లాజువారీ చర్చ కూడా జరుగుతుందని అన్నారు.

శ్రీ సుందరయ్య వాదానికి నిదర్శన కావాలని స్పీకర్ అన్నారు. దానికి శ్రీ సుందరయ్య జవాబు ఇస్తూ ఇది సంప్రదాయమే నని అయినా స్పీకర్ కొత్తగ ఏదైనా రూలింగ్ ఇవ్వదలిస్తే ఇవ్వవచ్చునని అన్నారు

ఈ విషయంలో ప్రభుత్వ వాదాన్ని తాను విన గోరుతున్నానని స్పీకర్ చెప్పగా ఆర్థిక మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ బిల్లు రెండవ పఠనంలో చర్చకు తావు లేదన్నారు,

అయితే ఈ విషయాన్ని గురించి పూర్తి చర్చ జరపగలనని స్పీకర్ చెప్పగా దీనిపై చర్చ అవసరం లేదని శ్రీ తెన్నేటి విశ్వనాథం చెబుతూ మొదటి పఠనం కేవలం బిల్లును ప్రవేశ పెడుతూ చదివేదేనని, రెండవ పఠనంలోనే పూర్తి చర్చ వుంటుందని అన్నారు.

తర్వాత స్పీకర్ సభను రేపటికి వాయిదా వేశారు.

నేడు చర్చలో పాల్గొన్న వారిలో మహమ్మద్ ఇస్మాయిల్, శ్రీ కినపర్తి నాగయ్య, శ్రీ పి సుబ్బయ్య, శ్రీ గంగిశెట్టి, శ్రీ సర్వేశ్వరరావు, శ్రీ కె. శ్రీరామమూర్తి, శ్రీ టి. కె. ఆర్. శర్మ, శ్రీ డి. సీతారామయ్య, శ్రీ పరకాల శేషావతారం, శ్రీ రామచంద్రరావు దేశపాండే, శ్రీ నాగనాథ్‌లు కూడా వున్నారు.

న్యూఢిల్లీ, జూన్ 20— ప్రభుత్వ సంస్థయైన హిందుస్థాన్ ఉప్పు ఉత్పత్తి సంస్థ (సాల్ట్ కంపెనీ) కు 1960-61 సంవత్సరంలో 5.59 లక్షల రూపాయల నష్టం వచ్చినట్టు తెలుస్తున్నది.

వేములవాడ గ్రంథాలయం

ప్రథమ వార్షికోత్సవం

వేములవాడ, జూన్ 19— ఈ నెల 8వ తేదీన వేములవాడలో రవీంద్ర యువజన గ్రంథాలయం ప్రథమ వార్షికోత్సవం జరిగింది.

ఉదయం శ్రీ డి. వెంకటరామారావు (జిల్లా గ్రంథాలయసంఘాధ్యక్షులు) పతాకాన్ని ఎగరవేయడంతో కార్యక్రమం ప్రారంభమయింది.

శ్రీ ఎన్. అప్పారావు (జిల్లా విద్యాశాఖాధికారి) గ్రంథాలయం ఆధ్వర్యాన నడుపబడుతున్న రవీంద్ర ప్రాచ్య కళాశాలకు ప్రారంభోత్సవం చేశారు.

శ్రీ డి. వెంకట రామారావు గారి అధ్యక్షతన జిల్లా గ్రంథాలయ కార్యకర్తల సమావేశం జరిగింది. సమావేశంలో శ్రీ అనంత లక్ష్మీపతిగారి సంతాప తీర్మానముతోపాటు వివిధ తీర్మానములు ఆమోదింపబడినవి.

ఈ సందర్భంలోనే స్థానిక విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహింపబడినవి.

రాత్రి వార్షిక సమావేశం జరిగింది. శ్రీ కొమరవెల్లి నారాయణగారు స్వాగతోపన్యాసమిచ్చారు. శ్రీ పురాణం రామచంద్ర (గ్రంథాలయ కార్యదర్శి) గ్రంథాలయ నివేదికను చదివారు. శ్రీ ప్రణవ మృత్యుంజయ ప్రసంగించారు.

బందరు పట్టణ కళావంతుల సంస్కరణ సంఘం

బందరు, జూన్ 19—జూన్ 16 వ తేదీన శ్రీ కంచి కామక్షమ్మవారి దేవాలయంలో శ్రీ పినపాల చంద్రశేఖరరావుగారి అధ్యక్షతన బందరు పట్టణ కళావంత సంస్కరణ సంఘం సర్వసభ్య సమావేశం జరిగింది.

అయ్యదేవర కాళేశ్వరరావు మృతికి సంతాపం తెలియబరుస్తూ సమావేశంలో తీర్మానంచేశారు.

ఈ క్రిందివారిని కార్యవర్గంగా ఎన్నుకొన్నారు: అధ్యక్షుడు: శ్రీ పినపాల చంద్రశేఖరరావు. ఉపాధ్యక్షుడు: శ్రీ అంబుల వెంకటేశ్వరరావు. కార్యదర్శి: శ్రీ పువ్వుల కృష్ణపూర్ణచంద్రరావు (మార్గదర్శి పత్రికా సంపాదకులు) సంయుక్త కార్యదర్శి: డాక్టరు గంపల రామారావు. కోశాధికారి: శ్రీ పమిడిముక్కల ప్రకాశరావు. యింకా 9 మంది కార్యవర్గసభ్యులుగా ఎన్నుకొన్నారు. వి రాధాకృష్ణారావు అభివందనలు తెలిపారు.

సుదామహదేవ్ సమీపాన జరిగిన బస్సు ప్రమాదంలో గాయపడిన, మరణించిన వారల కుటుంబాలకు సంతాపాన్ని తెలియజేస్తూ రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ జమ్ము-కాశ్మీర్ సదర్-ఇ-రియాసత్‌కు ఒక సందేశం పంపినట్లు న్యూఢిల్లీ వార్త.

ఆకాశవాణి

శుక్రవారం, జూన్ 22

(శక 1884 ఆషాఢ 1)

విజయవాడ

357.1 మీ (840 కిలో సైకిల్స్)

ఉ॥ 6-30 శుభోదయం, 6-35 భక్తి రంజని: (హైదరాబాద్ నుంచి రిలే), 7-00 తెలుగులో వార్తలు, 7-15 గాంధీమార్గం: (హైదరాబాద్ నుంచి రిలే), 7-30 హైదరాబాద్ వలె, 8-00 ఆంగ్లమున వార్తలు, మ॥ 12-30 కార్మికుల కార్యక్రమం: వాక్చిత్రం - కవి - ఏకపాత్రాభినయం-రచన వి. శివరామారావు, 1-00 వి.లక్ష్మీనరసమ్మ: వీణ, 1-30 బృందగానం, 1-50 తెలుగులో వార్తలు. సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమం: నీలాటి రేవు - శివరామారావు గేయం; జిల్లా శరణాలయం; శ్రీలకు-ఏలూరు - వాస్తవిక చిత్రం; రంగులరాట్నం: పిల్లల కార్యక్రమం, 7-00 తెలుగులో వార్తలు, 7-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-30 సంగీత కచేరీ: (మద్రాస్‌నుంచి రిలే), 8-5 ఎ పార్లమెంటులో ఈవేళ, 9-00 ఆంగ్లమున వార్తలు, 9-15 వయొలిన్‌పై రాగప్రస్తారం: ఎ. రామస్వామి-వాద్యబృందంసహా 9-30 రావణ ఆశీర్వాదం: నాటిక - రచన: పాంచాలి, 9-45 వాసా కృష్ణమూర్తి: వీణ, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలో సైకిల్స్)

ఉ॥ 6-30 సుప్రభాత్, 6-35 భక్తి రంజని: ముత్తయ్య భాగవతార్ చాముండేశ్వరి స్తుతికీర్తనలు - వి. ఆర్. ధనం మాలతీ పద్మనాభరావు: ఇ. నాగరాజు, 7-00 తెలుగులో వార్తలు, 7-15 గాంధీ మార్గం, 7-30 టి ఎస్. చంద్రశేఖరన్: వేణువు, 8-00 ఆంగ్లమున వార్తలు, 8-30 హిందూస్థానీ సంగీత శిక్షణ: రాగబహార్, మ॥ 12-30 కార్మికుల కార్యక్రమం: (విజయవాడ నుంచి రిలే), 1-30 వై. సత్యనారాయణ్: సితార్, 1-50 తెలుగులో వార్తలు, 2-00 హైదరాబాద్ బి వలె. సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 7-00 తెలుగులో వార్తలు, 7-30 కర్ణాటక సంగీత కచేరి (మద్రాస్‌నుంచి రిలే) 8-55 పార్లమెంటులో ఈవేళ, 9-00 ఆంగ్లమున వార్తలు, 9-30 నాటిక (విజయవాడ నుంచి రిలే) 10-15 వై. సత్యనారాయణ్: సితార్, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

60.12 మీ (4,990 కిలో సైకిల్స్)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె, 8-00 హైదరాబాద్ ఎ వలె. మ॥ 12-30 హైదరాబాద్ ఎ వలె, 1-00 గాత్ర కదంబం, 1-30 హైదరాబాద్ ఎ వలె, 2-00 టి. ఎస్. చంద్రశేఖరన్: వేణువు, సా॥ 6-00 హైదరాబాద్ ఎ వలె, 6-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-00 తెలుగులో వార్తలు, 7-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-30 హైదరాబాద్ ఎ వలె, 9-00 ఆంగ్లమున వార్తలు, 9-15 నీహారిక-వాద్యకృతులు: ఆకాశవాణి రికార్డులు, 9-30 హైదరాబాద్ ఎ వలె, 9-45 మనక్కాల్ వరదరాజన్-పి. కుప్పుస్వామి: వయొలిన్; పుష్పా సుబ్బారావు: మృదంగం, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాస్-ఎ

416.7 మీ (720 కిలో సైకిల్స్)

ఉ॥ 6-45 మంగళగానం, 8-00 మధుర గీతం. మ॥ 1-00 హిందూస్థానీ సంగీతం: బిస్మిల్లాఖాన్, బృందం - శహనాయ్, 1-30 గానమంజరి, 1-50 గీతమంజరి, సా॥ 5-30 వయొలిన్: నిలయ విద్వాంసుడు, 7-30 పాల్ఘాట్ కె. వి. నారాయణస్వామి. ఎమ్ చంద్రశేఖరన్: వయొలిన్; ఉమయాల్పురం కె. శివరామన్: మృదంగం, 9-00 కదంబం, 9-45 సంగీతామృతం: కె. ఎస్. వెంకటరామయ్య; వయొలిన్, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాస్-బి

211.3 మీ (1,420 కిలో సైకిల్స్)

ఉ॥ 6-45 మద్రాస్ ఎ వలె, 7-00 తెలుగులో వార్తలు, 7-15 సంగీతమంజరి, 8-00 ఆంగ్లమున వార్తలు. మ॥ 1-30 ఆంగ్లమున వార్తలు, 1-40 గీతమంజరి, 1-50 తెలుగులో వార్తలు, 2-00 మధురగీతం. సా॥ 5-50 స్థానిక ప్రకటనలు, వాణిజ్య వార్తలు, (ఆంగం), 6-00 ఆంగ్లమున వార్తలు, 6-20 రాజేశ్వరీ రంగనాథన్, 7-00 తెలుగులో వార్తలు, 7-15 సంగీతమాల 7-30 మద్రాస్ ఎ వలె, 9-00 ఆంగ్లమున వార్తలు, 9-15 కె గురుమూర్తి ఆంగ్ల ప్రసంగం, 10 30 ప్రసార సమాప్తి

గిద్దలూరు సమితిలో ఉపాధ్యాయులకు జీతాల బట్వాడా

జాప్యంపై సమితి అధ్యక్షుని వివరణ

కర్నూలు, జూన్ 20— గిద్దలూరు పంచాయతీ సమితిలో జనవరి 62 నుంచి మే నెలవరకు ప్రాథమిక ఉపాధ్యాయులకు వేతనాలను బట్వాడా చేయలేదని సమితి అధ్యక్షుడు శ్రీ పి.వి. నారాయణరెడ్డి తెలియజేశారు.

జనవరినుంచి ఉపాధ్యాయుల వేతనాల కోసం తాము ప్రభుత్వాన్ని రు 5 లక్షలు మామూలు ప్రకారం కోరినప్పటికి గత మే నెలలో రు 24 వేలు మాత్రమే మంజూరు చేసినారని, ఇదివరలో సమితి నిధినుంచి, జనవరి నుంచి మార్చి వరకు రు 76 వేలను ఉపాధ్యాయుల కష్టాలను చూచి ఇవ్వడమైనదని, తిరిగి ఏప్రిల్ నెలనుంచి జీతాలు ఇవ్వలేదని, ప్రభుత్వాన్ని త్వరలో ధనాన్ని కేటాయించాలని కోరినామని కూడా ఆయన తెలియజేశారు.

వాతావరణం

మద్రాసు, జూన్ 20 — రాగల 24 గంటలలో ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలలోనూ వాతావరణం పొడిగా వుంటుంది.

మిర్చి

మిర్చి దేశవాళీ గుంటూరులో:	200-00
,, బి. 2 రకం ,,	180-00
,, తద్దరకం ,,	215-00
నెయ్యి: గుంటూరులో	680-00

మామిడి పండ్లు

విజయవాడ 1000 కి	125-00
మంచి	140-00

పసుపు

దుగ్గిరాలలో కొమ్ములు	128-00
,, కాసూర్లు	132-00
కడపలో కొమ్ములు	137-00
విజయవాడ దుంపలు	123-00
ధాన్యం (బస్తా 1 కి)	
పంబర్లు—	32-87
అక్కుళ్ళు—	27-75

ప్రకటన

ఆంధ్రప్రదేశ్ శాసనమండలికి శ్రీ వాసిరెడ్డి మీనయ్య, బి. ఎస్. సి. (అగ్రి). దక్షిణ సర్కారుల పట్టభద్రుల నియోజకవర్గం (కృష్ణా, గుంటూరు జిల్లాలు) నుండి పోటీచేస్తున్నారు.

వీరు విద్యార్థి ఉద్యమంలో పనిచేశారు. రెండు జిల్లాలలోనున్న వ్యవసాయ శాస్త్ర పట్టభద్రులు అనేకమంది ప్రోత్సాహంతో యీ నియోజకవర్గానికి పోటీ చేస్తున్నారు.

శ్రీ మీనయ్య తెనాలి తాలూకా చినపాలెం గ్రామస్తులు. అన్ని అభ్యుదయ ఉద్యమాలకు వీరి ప్రోత్సాహం ఉన్నది. గ్రామ పంచాయతీ వ్యవహారాలలో, ఇంకా ఇతరముగా ప్రజా కార్యక్రమాల్లో వీరు సేవచేశారు. ఉత్సాహవంతులైన యువకులు.

రంగరాయ వైద్య కళాశాల

సంస్థాపకులు

ది మెడికల్ ఎడ్యుకేషన్ సొసైటీ (రిజిష్టర్డు)

ఆంధ్రప్రదేశ్, కాకినాడ

(ఆంధ్రయూనివర్సిటీకి అనుబంధింపబడినది)

ప్రవేశమునకై దరఖాస్తులు స్వీకరించుటకు గడువు పొడిగింపు

రంగరాయ వైద్య కళాశాల, కాకినాడలో 1962-63 విద్యాసంవత్సరానికి ఆంధ్ర యూనివర్సిటీకి చెందిన ఇంటిగ్రేటెడ్ ఎం.బి.బి.ఎస్. కోర్సు ప్రథమ సంవత్సరంలో ప్రవేశమునకై దరఖాస్తులు స్వీకరించుటకు గడువు 1962 జులై 2వ తేదీ సోమవారం సాయంకాలం 4 గంటలవరకు పొడిగింపబడినది.

(ప్రాస్పెక్టస్, దరఖాస్తుఫారము, రు. 2/- (రెండు రూపాయలు) మనియార్డరు పేని 35 నయాపైసలు స్టాంపులు అంటించిన స్వంత చిరునామాగల పెద్ద కవరు వంపుచూ దరఖాస్తు చేసినచో పంపబడును.

(సం.) ఎం.వి. కృష్ణారావు, డైరెక్టర్, ది మెడికల్ ఎడ్యుకేషన్ సొసైటీ (రిజిష్టర్డ్) మరియు రంగరాయ వైద్య కళాశాల, కాకినాడ. 19-6-62.

వర్గీకృత ప్రకటన

వధువు కావలెను

నెలకు రు 160/- సంపాదన 26 సం. లోపు వయస్సు, మంచి కుటుంబమునకు చెంది, రూపము, విద్య, ఆస్తి, ఉద్యోగము, విశాల భావముగలిగిన యొక సవర్ణ హిందూ యువకునకు అందము, విద్య, విజయవాడలో ఉద్యోగము గల తగిన వధువు కావలెను.

వివరములకు: బాక్సు నం. 128, C/o 'ఆంధ్రజ్యోతి' విజయవాడ 2

"అల్జీరియా విభజన జరిగే ప్రమాదం"

విప్లవ ప్రభుత్వ ప్రధాని బెన్‌ఖెడ్డా హెచ్చరిక

...ళ్ళ తర్వాత మొదటిసారిగా కర్ఫ్యూ తొలగింపు

కయిరో, జూన్ 20—

అల్జీరియన్ విప్లవ ప్రభుత్వం ప్రధాన మంత్రి శ్రీ బెన్‌ఖెడ్డా నిన్న ఇక్కడ మాట్లాడుతూ, అల్జీరియా విభజన జరిగే ప్రమాదం కలదని హెచ్చరించారు.

గత వారం జాతీయవాదులకు, రహస్య సైనికోద్యమానికి కుదిరిన ఒడంబడికను ఉద్దేశించి ఆయన పైవిధంగా అన్నట్టు తెలుస్తున్నది.

దేశభద్రతను కాపాడడం అల్జీరియా తాత్కాలిక పరిపాలనా వ్యవస్థ బాధ్యత అని ఆ విధంగా చేయడానికి అవసరమైన చర్యలను తీసుకొనే హక్కు దానికి వున్నదని ఆయన అన్నారు.

కాసబ్లాంకా దేశాల నాయకుల సమావేశానికి హాజరైన తరువాత కయిరో నుంచి బయలుదేరే ముందు ఆయన విలేకరులతో కొద్దిసేపు మాట్లాడారు.

... తేదీన స్వయం నిర్ణయాధికారంపై ... జరిగ నున్నప్పటికీ, అల్జీరియాలో ఇంకా తీవ్ర సమస్యలు పరిష్కారం కాలేదని శ్రీ ఖెడ్డా అన్నారు.

భద్రతా సమస్యలు వీటిలో వున్నాయని, ఓరాన్, సిడిబెల్‌అబ్బెస్‌లలో విచ్ఛిన్న ప్రవృత్తి స్పష్టంగా కనబడుతోందని ఆయన హెచ్చరించారు.

... విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘిస్తూ అల్జీరియన్‌లకు వ్యతిరేకంగా సాయుధ జోక్యం కలుగజేసుకొనడం, ఫ్రెంచి సైనికుల సహాయంతో తిరిగి దళాలను ఏర్పాటు చేయాలని ఓరాన్. మెర్స్ ఎల్ కెబిర్‌లలో రహస్య సైనికోద్యమంవారు పిలుపు చేయడం, అల్జీరియా ఎదుర్కొంటున్న ప్రమాదాలలో కొన్ని అని ఆయన వివరించారు.

అల్జీరియా ప్రాదేశిక సమగ్రత, సమైక్యాలకు హామీ ఇచ్చే ఏవియన్ ఒప్పందాన్ని అమలు జరపాలని విప్లవ ప్రభుత్వం కోరుతున్నదని శ్రీ ఖెడ్డా చెప్పారు.

అల్జీరియాకు విపత్కర పరిస్థితులలో సహాయ పడతామని కాసబ్లాంకా రాజ్యాలు హామీ ఇచ్చినట్టు ఆయన వెల్లడించారు.

పశ్చిమ అల్జీరియాలోని సిడిబెల్ అబ్బెస్ ప్రాంతంలో ఫ్రెంచి సైనికులు తిరుగుబాటు జరపారని ఆయన ఒక ప్రకటన చేశారు.

ఈ ఆరోపణలో ఎంతమాత్రం నిజంలేదని రాఖిర్‌నోయిర్‌లోని ఫ్రెంచి హై కమిషన్ నిన్న ఖండించింది.

అల్జీర్స్‌లో పూర్తిగా కర్ఫ్యూ తొలగింపు

1956 మార్చి 17వ తేదిన అల్జీర్స్‌లో విధించిన కర్ఫ్యూను నిన్న మొదటిసారిగా పూర్తిగా తొలగించారు.

రోడ్లకు అడ్డంగా ముళ్ళ తీగలను వుంచి కాపలా కాసే పద్ధతినికూడా రద్దు చేసినట్టు పోలీసులు ప్రకటించారు.

మొదట్లో ముస్లిం తిరుగుబాటుదారులను అణచివేయడానికి విధించబడిన ఈ కర్ఫ్యూను తరువాత రహస్య సైనికోద్యమంవారి విద్రోహ చర్యలను అరికట్టడానికి పొడిగించారు.

నిన్నటి రాత్రినుంచి అల్జీర్స్‌లో. దానికి 12 మైళ్ళ దూరంలోనువున్న హోటళ్ళు, రెస్టారెంట్లు, సినిమాలు పూర్తిగా తెరిచి వుండవచ్చు.

ఓరాన్‌లోని రక్షణ బలాలకు, తమపై దాడి జరిపితే తప్ప కాల్పులు జరపకుండా ఏకపక్షంగా పోరాట విరమణను అమలు జరపవలసిందిగా ఆదేశాలు వచ్చినట్టు ఓరాన్ నుంచి వచ్చిన వార్తలవల్ల తెలుస్తున్నది.

ఓరాన్‌లో సంఘటనలు

అల్జీరియా అంతటా నిన్న ప్రశాంతత ఏర్పడినప్పటికీ ఓరాన్‌లో మాత్రం కొన్ని సంఘటనలు జరిగాయి.

ఓరాన్‌లోని ముస్లింల ఇళ్ళపై తుపాకీ కాల్పులు జరిగాయి. ఈ సంఘటనలో 18 మంది రక్షణ సైనికులు గాయపడ్డారు. ముస్లింలు ఎవరైనా చనిపోయారో లేదో వెంటనే తెలియలేదు.

> **"సాహితీరంగం"**
>
> ప్రీ యూనివర్సిటీ పరీక్షా ఫలితాలను ప్రచురిస్తున్నకారణంగా "సాహితీ రంగం" శీర్షికను నేడు ముద్రించలేక పోతున్నాము పాఠకులు ఇందుకు మమ్ము మన్నించ వలసిందిగా మనవి. శని, ఆది, సోమ వారాల సంచికలలో 7ని లోనో ఒక దానిలో ఈ శీర్షిక వెలువడ గలదు.
>
> —ఎడిటర్, "ఆంధ్రజ్యోతి"

రహస్య సైనికోద్యమం గడువు

స్థానిక ముస్లిం రక్షణదళాలలో యూరోపియన్‌లను చేర్చుకొనడం ద్వారా మొన్న కుదిరిన యుద్ధవిరమణ ఒడంబడికను అమలు జరపడానికి రహస్య సైనికోద్యమంవారు 48 గంటలు గడువు పెటారు.

రహస్య సైనికోద్యమం ... నాయకుడు జీన్ జాక్విస్ సుసినీ నిన్న రాత్రి అక్రమ రేడియోద్వారా ప్రసంగిస్తూ ఈ విషయాన్ని ప్రకటించారు.

యుద్ధ విరమణ ఒడంబడికను రహస్య సైనికోద్యమం పూర్తిగామన్నిస్తుందని, కాని 48 గంటలలో స్థానిక సైన్యంలో యూరోపియన్‌లను చేర్చుకొనే షరతు అమలు కాకపోతే, దాని కారణంగా అల్జీరియా నుంచి ఎక్కువమంది యూరోపియన్‌లు వెళ్ళిపోవడానికి తాము బాధ్యత వహించమని ఆయన వివరించారు.

కాశ్మీరు ప్రాంతంలో స్వల్ప భూకంపం

పూనా, జూన్ 20— ఇక్కడకు సుమారు 1676 కిలోమీటర్ల దూరంలో కాశ్మీరు ప్రాంతంలో ఈ నెల 17వ తేదీ ఉదయం 10-13 గంటలకు స్వల్పమైన భూకంపం సంభవించినట్టు ఇక్కడి వాతావరణ పరిశోధనా కేంద్రం రికార్డు చేసింది

పాకిస్తాన్ అసెంబ్లీలో ఇండియాపై తీవ్రవిమర్శ

ముస్లింలకు వ్యతిరేకంగా భారతదేశం ప్రచారం చేస్తున్నదట

రావల్పిండి, జూన్ 20— ఇండియాలో ముస్లింలకు వ్యతిరేకంగా ఒక నిర్దిష్ట పథకం ప్రకారం ప్రచారం జరుగుతున్నదని పాకిస్తాన్ విదేశాంగ వ్యవహారాలమంత్రి శ్రీ మహమ్మద్ అలీ తదితర సభ్యులు నిన్న నేషనల్ అసెంబ్లీలో ఆరోపించారు.

త్రిపురనుంచి ముస్లిం నిర్వాసితులు కామిల్లాజిల్లాలోకి ప్రవేశించడంవల్ల ఉత్పన్నమైన పరిస్థితులు గురించి చర్చించాలని కోరుతూ అసెంబ్లీలో ఒక వాయిదా తీర్మానాన్ని ప్రవేశపెట్టారు.

ఆ తీర్మానంపై ఒకమంత్రి ప్రసంగిస్తూ దానికి సంబంధించిన వివరాలు లభ్యం కాలేదని, దానిని గురించి రెండు, మూడు రోజుల తర్వాత చర్చించడం సులభమని చెప్పారు. ఆ సమస్య చాలా ముఖ్యమైనదిగాబట్టి ఈ రోజే చర్చింపవలెనని వత్తిడిచేయరాదని పరిశ్రమల మంత్రి శ్రీ జక్. ఎ. భుట్టో అన్నారు.

మైనారిటీల రక్షణ విషయంలో 1950లో నెహ్రూ - లియాఖత్‌ల మధ్య జరిగిన ఒప్పందాన్ని ఇండియా గౌరవించడంలేదని మహమ్మద్ అలీ ఆరోపించారు.

అవసరమైతే ఇండియాలో ముస్లింల రక్షణ చర్యలు తీసుకొనడానికి తాము వెనుదీయబోమని ఆయన బెదిరించారు

పశ్చిమ ఇరియన్‌లో కీలక ప్రాంతాలు

ఇండొనీసియా దళాల వశమైనట్టు ప్రకటన

జకర్తా జూన్ 19— పశ్చిమ ఇరియన్ లోని కీలక ప్రాంతాలన్నీ ఇండొనీసియా దళాల వశంలో వున్నాయని సైనిక కార్యాలయం నేడిక్కడ ప్రకటించింది.

పశ్చిమ ఇరియన్ ఈ సంవత్సరాంతానికి ఇండొనీసియాలో పూర్తిగా విలీనం కాగలదని మరి నాలుగు వలంటీర్ల దళాలు త్వరలోనే ఆ ప్రాంతానికి వెళ్ళనున్నాయని ఆ ప్రకటనలో తెలియజేశారు.

[illegible]భూభాగంలో చైనా సైనిక స్థావరాలు

[1వ పేజీ తరువాయి]

ప్రాంతం లేదని, ఆ ప్రాంతం మాత్రం భారత భూభాగంలోనిదేనని ప్రధాని నెహ్రూ వివరించారు.

కొంకణి భాషకు ప్రోత్సాహం

గోవన్‌లలో చాలామంది "కొంకణి" భాషను మాట్లాడతారని, అందువల్ల దానిని ప్రభుత్వం ప్రోత్సహించగలదని ప్రధాని నెహ్రూ నిన్న లోకసభలో తెలిపారు.

శ్రీ నాథ్‌పాయ్ ప్రశ్నకు శ్రీ నెహ్రూ సమాధానమిస్తూ గోవాలో పెక్కుమంది మరాఠీకూడా మాట్లాడతారని, అందువల్ల ఆ భాషనుకూడా ప్రోత్సహించగలమని అన్నారు.

కొంకణి భాషకు లిపిలేదని, దానికి నాగరి లిపిని వర్తింప జేయాలన్న యోచన వున్నదని ప్రధాని చెబుతూ ఏమైనా ప్రభుత్వం ఈ విషయంలో తనకు తోచిన నిర్ణయం తీసుకొనబోదన్నారు.

ఇంతకుముందు శ్రీమతి లక్ష్మీమీనన్ మాట్లాడుతూ గోవా విద్యావిధానాన్ని గురించి పరిశీలన జరిపే నిమిత్తం ఏర్పాటైన కమిటీ తన నివేదికను అందజేసినదని, అది ప్రభుత్వం పరిశీలనలో వున్నదని అన్నారు.

న్యూస్‌ప్రింట్ ఫ్యాక్టరీలు

150 వేల టన్నుల స్తోమత గల న్యూస్‌ప్రింట్ ఫ్యాక్టరీల స్థాపనకు మూడు లైసెన్సులు జారీ చేయబడినవని, యంత్రాలను, తదితర పరికరాలను తెప్పించుకొనడానికి లైసెన్సుదారులు తగిన చర్యలు తీసుకుంటున్నారని పరిశ్రమలమంత్రి శ్రీ నిత్యానంద కనుంగో నిన్న లోకసభలో చెప్పారు

30 వేల టన్నుల ఉత్పత్తి స్తోమత గల ఒక సింథటిక్ రబ్బర్ ఫ్యాక్టరీకి ఒక ప్రయివేటు సంస్థకు లైసెన్సు ఇచ్చామనికూడా మంత్రి చెబుతూ, ఈ ఫ్యాక్టరీ ఈ సంవత్సరాంతానికి ఉత్పత్తి ప్రారంభింపవచ్చునన్నారు.

టిబెట్‌లో వాణిజ్య కేంద్రాల మూసివేత

టిబెట్‌లో వాణిజ్య కేంద్రాలను మూసివేసినందువల్ల సుమారు 3,600 మంది భారతీయ వర్తకులకు నష్టం ఏర్పడినట్టు విదేశాంగ వ్యవహారాలశాఖ ఉపమంత్రి శ్రీ దినేష్‌సింగ్ నిన్న లోకసభలో తెలియజేశారు.

వీరిలో చిన్నచిన్న వర్తకులు కూడా వున్నారని ఆయన చెబుతూ వీరంతా పూర్తిగా టిబెట్‌తో వాణిజ్యంపై మాత్రమే ఆధారపడినవారు కారన్నారు

ఈ వర్తకులకు టిబెట్‌లోగల ఆస్తిపాస్తుల వివరాలను తెలుసుకొనడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదని కూడా ఆయన అన్నారు

ఈ వర్తకులకు కేంద్రం నష్టపరిహారమిచ్చే ప్రతిపాదన ఏదీ లేదని ఆయన తెలుపుతూ వీరికి పునరావాసం కలిగించడానికి ఆయా రాష్ట్రప్రభుత్వాలు చర్యలు తీసుకుంటున్నవన్నారు.

కీన్యాలోని భారతీయ ఉద్యోగులు

భారత జాతీయులై కీన్యాలో సివిల్ ఉద్యోగులలోవున్నవారి సర్వీసు పరిస్థితులకు భద్రత లేకపోవడాన్ని గురించి ఇండియా ప్రభుత్వం బ్రిటిష్ ప్రభుత్వంతో చర్చిస్తున్నట్లు శ్రీమతి లక్ష్మీమీనన్ నిన్న లోకసభలో చెప్పారు.

కీన్యాలో ఆసియాకు చెందిన సివిల్ ఉద్యోగులు నాలుగు వేల మంది వున్నారని. వీరిలో 1500 మంది భారతీయులని ఆమె వివరించారు.



...Andhra Printers Ltd., Vijayawada-2, Editor: Narla Venkateswara Rao